


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 129 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 19 | జనవరి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-

## అద్దె ఇళ్ల వారికి ఉచిత విద్యుత్, నీరు..!!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమరం హెూరెత్తుతోంది. త్రిముఖ పోటీ ఆసక్తి పెంచుతోంది. ఎన్నికల హామీల్లో మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పార్టీల అధినేతలు హామీలు గుప్పిస్తున్నారు. మారుతున్న సమీకరణాలతో పార్టీల నాయకత్వం అప్రమ త్తం అవుతోంది. బీజేపీ తాజాగా మేనిఫెస్టో విడుదల చేసింది. ఇప్పుడు

మిగతా 2

## ఇజ్రాయెల్ మారణ హెూమం



### 115 మంది దుర్మరణం

**గాజా :** గాజా మిలిటెంట్ గ్రూప్ హమాస్‌పై మరోసారి విరుచుకుపడింది ఇజ్రాయెల్. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆమోదించడానికి కొన్ని గంటల ముందు మారణ హెూమాన్ని సృష్టించిందక్కడ. డ్రోన్ దాడులతో కల్లోలాన్ని రేపింది. ఈ ఘటనలో 115 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో 31

మిగతా 2

### అమిత్ షాతో బాబు, పవన్

## కీలక భేటీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రమంత్రి అమిత్ షా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేశారు. ఆదివారం జరిగే ఎన్డీఆర్ఎఫ్ రైజింగ్ డే వేడుకల్లో పాల్గొనేందుకు శనివారం రాత్రి విజయవాడ వచ్చిన కేంద్ర అమిత్ షాకు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు నారా లోకేష్, అనిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి తదితరులు అమిత్‌షాకు

మిగతా 2

## కూటమిపై ప్రజల్లో అసంతృప్తి!



### చంద్రబాబు ఆగ్రహం.. జిల్లాల వారీగా రిపోర్ట్.. ఇంఛార్జ్‌లదే బాధ్యత

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలన పూర్తయింది. ప్రభుత్వ తాము ఎంతో సాధించామని చెబుతోంది. ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని చెప్పుకొస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం పైన ప్రజాభిప్రాయం ఎలా ఉందనే అంశం పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నివేదికలు తెప్పించు కొన్నారు. తాజాగా పార్టీ సమావేశంలో జిల్లాల వారీగా ప్రభుత్వం పైన ప్రజల్లో ఉన్న సంతృప్తి లెక్క ల గురించి వివరించారు. అదే సమయంలో ఇంఛార్జ్ మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించారు.

**చంద్రబాబు ఆగ్రహం :** పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. యువ మంత్రుల పనితీరు పై సీఎం అసహనం వ్యక్తం చేసారు. పాతవారిని పక్కన పెట్టి యువతరం అని కొత్తవారికి మంత్రి పద వుల్లో అవకాశం ఇస్తే వారిలో ఆ వేగం కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు .. మంత్రుల పనితీరుపై తన నివేదికల ఆధారంగా క్లాస్ తీసుకున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో 24 మంది మంత్రులు ఉంటే ఆరుగురు సీనియర్లు కాగా, 18 మందికి కొత్త వారికి అవకాశం ఇచ్చానని చెప్పారు. వారిలో వేగం ఉంటుందని భావిస్తే.. కనిపించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజల్లో కి దూసుకు వెళ్లడానికి వచ్చిన అడ్డం ఏంటని ప్రశ్నించారు.

**జిల్లాల వారీగా రిపోర్ట్ :** యువ మంత్రులు పనితీరు మెరుగు పర్చుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. మంత్రులుగా శాఖపై పట్టుసాధించాలని.. అధికారులతో పని చేయించుకోవాలని నిర్దేశించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల స్వల్ప వ్యవధిలోనే అసాధ్యం అనుకొన్న పనులు అనేకం చేశామని చంద్రబాబు తెలిపారు. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో మంత్రులు అలసత్వంతో వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల సంతృప్తిలో ఏ జిల్లాలో పరిస్థితి ఎలా ఉందో చంద్రబాబు చెప్పారు. కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు మొదటి మూడు స్థానాల్లోనూ, కడప, అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి చివరి మూడుస్థానాల్లో ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు.

**ఇంఛార్జ్ లదే బాధ్యత :** మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఐటీ రంగంలో పనిచేసి వచ్చారు. ఆయన ర్యాంక్ కూడా సంతృప్తికరం గా లేదని చెప్పారు. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు యాక్టివ్ కావాలని సూచించారు. పార్టీ - ప్రభుత్వ మధ్య సమన్వయ బాధ్యతలు వారిదేనని స్పష్టం చేసారు. అవసరమైతే మండలస్థాయి వరకు వెళ్లాలని చెప్పారు. కొత్త ఎమ్మెల్యేలు చాలా తప్పులు చేస్తున్నారని... నియంత్రించాల్సిన బాధ్యత ఇంఛార్జ్ మంత్రులదేనని స్పష్టం చేసారు. జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీ, కలెక్టర్ ఒక బృందంగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ భేటీకి కొందరు నేతలు దూరంగా ఉండటం పైన చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్టీ కోసం తాను ఎక్కువ సమయం కేటాయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**వారిని కట్టడి చేయాల్సిందే...బాబు హుకుం !**

టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వ బాధ్యతల విషయంలో చాలా స్పష్టంగా ఉంటారు. అన్నీ తానై చూస్తూ వస్తున్నా పార్టీలో అంచెలంచెల విధానం ద్వారా మేలు

మిగతా 2

## డిప్యూటీ సీఎంగా లోకేష్!

### చంద్రబాబు వద్ద ప్రతిపాదన, ఆ వెంటనే..!!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సీఎం చంద్రబాబు కు పార్టీ నేతల నుంచి అనూహ్య డిమాండ్ వచ్చింది. ముఖ్యమంత్రి కడప జిల్లా మైదుకూరులో సభలో పాల్గొన్నారు. ఆ సమయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి కీలక ప్రతిపాదన చేసారు. మంత్రి లోకేష్ ను ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని సభా వేదిక గా అందరి సమక్షంలోనే విజ్ఞప్తి చేశారు. పార్టీ

మిగతా 2

## ఏపీలో బీజేపీ ఆపరేషన్

### కొత్త అధ్యక్షుడు, మెగా స్కెచ్..!!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కూటమిలోని మూడు పార్టీలు సొంతగా బలం పెంచుకునే వ్యూహాలు అమలు చేస్తున్నాయి. గతం కంటే భిన్నంగా మోదీ ప్రభుత్వం ఏపీ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రంలో సొంతంగా ఎదిగేలా ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ పరంగా ప్రక్షాళన మొదలు పెట్టింది. పార్టీకి

మిగతా 2

## తేల్చేద్దాం-పవన్ సీరియస్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం పవన్ పాత్ర కీలకంగా మారుతోంది. సోషల్ మీడియా కేసుల అంశంలో హెూం మంత్రిపైన వ్యాఖ్యలు ఆ తరువాత సీజ్ ది షిప్ వ్యవహారం తాజాగా తిరుపతి తొక్కిసలాట ఘటన వేళ పవన్ స్పందించిన తీరు పైన రాజకీయంగా చర్చ సాగుతోంది. ఇదే సమయంలో పవన్ దశాబ్దాల కాలంగా ఉద్యోగుల పైన విజిలెన్స్ కేసులు పెండింగ్ లో ఉండటం పైన సీరియస్ అయ్యారు. ఈ అంశం పైన తాను పర్యవేక్షిస్తున్న అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసారు. పవన్ తాజా ఆదేశాలు ఉద్యోగుల పైన సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న విజిలెన్స్ కేసుల పైన డిప్యూటీ సీఎం పవన్ ఆరా తీసారు. ఇన్నేళ్లు పెండింగ్ లో ఉండటం ఏంటని నిలదీసారు. ఎన్ని కేసులు ఇలా పెండింగ్ లో ఉన్నాయని లెక్కలు అడిగారు. విచారణలో జాప్యానికి కారణాలు

మిగతా 2

## 21తో 11.. లెక్క సరిపోయింది !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** 21 ఏంటి 11 ఏంటి అన్న డౌట్ రావచ్చు. కానీ ఎక్కడైనా నంబర్ తోనే గేమ్. అది కరెక్ట్ గా కుదిరితే రిజల్ట్ పక్కగా వస్తుంది. నంబర్ గేమ్ లో మ్యాజిక్ ఇదే. అందుకే ఇపుడు అంతా 21తో 11 అంటున్నారు. ఇంతకీ మ్యాటర్ ఏంటి అంటే ఏపీ నుంచి కూటమి తరపున 21 మంది ఎంపీలు గెలిచారు. వారి మద్దతుతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ కి 11 వేల 400 కోట్ల రూపాయల భారీ ఆర్థిక ప్యాకేజీ లభించింది. ఒక విధంగా అసాధ్యం సుసాధ్యం చేసింది 21 నంబరే. అంతే కాదు ఎపుడూ పొలిటికల్ మేథమెటిక్స్ నే దేనినైనా శాసిస్తుంది అనడానికి ఇదే మంచి ఉదాహరణ అంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ ఆర్థికంగా బలోపేతం కావడానికి కేంద్ర ప్రభుత్వం 11 వేల 400 కోట్ల రూపాయలను ప్రకటించడం నిజంగా అద్భుతం అని అంటున్నారు. ఈ మేరకు గురువారం ప్రధాని నరేంద్ర

మిగతా 2

### స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ వెనుక

## అసలు లెక్క మొదలు !




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. ఈ నిర్ణయంతో స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ లేదనే కేంద్ర మంత్రులు చెబుతున్నారు. ఇదే సమయంలో ప్యాకేజీ నిర్ణయం వెనుక కీలక అంశాలు చోటు చేసుకున్నాయి. భారీ టార్గెట్ ఫిక్స్ అయింది. ఇందుకు కేంద్రానికి దక్కిన హామీ మేరకే ప్యాకేజీ ఖరారైంది. ఈ ప్యాకేజీ నిర్ణయం పైన కార్మిక సంఘాలు భిన్నాభిప్రా యాలు వ్యక్తం అవుతున్నాయి.

మిగతా 2

## లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవాలకి జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం కావాలి

**అమలాపురం, టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం జనవరి 18: అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహెూత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా స్థాయి అధి కారులతో కళ్యాణ మహెూత్సవాలు సన్నద్ధత ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



ఫిబ్రవరి 4వ తేదీ రథసప్తమి నుండి కల్యాణోత్సవాలు ప్రారంభమై పది రోజులు పాటు గ్రామోత్సవం స్వామివారి దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఐదో తేదీ బుధవారం గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం మాడవీధులలో ఊరేగింపు, ఆరో తేదీ గురువారం హంస వాహనంపై గ్రామోత్సవం శేష వాహనం కార్యక్రమాలు ఉంటా యన్నారు. ఏడో తేదీ శుక్రవారం ఉదయం గజమాల అలంకరణ కార్యక్రమం తదుపరి రాత్రి 10:30 గంటల నుండి తెల్ల వారుజామున మూడు గంటల వరకు స్వామి వారి తిరు కళ్యాణోత్సవం భద్రాద్రి రాముల

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ఇదీ చరిత్ర!

ఆర్ఎస్ఎస్, బిజెపి రాజకీయ అధికారం కోసం తరచుగా— ప్రచారం, తప్పుడు సమాచారం, వాస్తవాలను వ్యూహాత్మకంగా వక్రీకరించడం అన్న సూత్రాన్ని అమలుచేస్తుంటాయి. 'తగినంత పెద్ద అబద్ధం చెప్పండి. దానిని తరచుగా పునరావృతం చేయండి. అది నిజం అవుతుంది' అన్నది సత్యాన్ని అసత్యంగా మార్చే గోబెల్ మంత్రం. ప్రస్తుత గోబెల్స్ మనవళ్లయిన హిందుత్వ సిద్ధాంతకర్తలు అబద్ధపు వారసత్వాన్ని అదే పంథాలో ముందుకు తీసుకెళుతున్నారు. ఆ క్రమంలోనే సర్దార్ పటేల్‌ను, నేతాజీ వారసత్వాన్ని కాజేయాలనుకున్నారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన జవహర్‌లాల్ నెహ్రూను చరిత్ర నుంచి చెరిపేసే ప్రయత్నం చేశారు. చివరకు మొత్తం భారతీయ చరిత్రనే తిరగరాసే ప్రయత్నమూ చేస్తున్నారు. ఇటీవల 'ది వైర్'లో ఆనంద్ తెల్తుంబ్డే రాసిన "గోబెల్స్ మనవళ్ల 99 అబద్ధాలు" అన్న వ్యాసం వీళ్లెంత అబద్ధాలకోరులో తేటతెల్లం చేస్తుంది. ఇలాంటిదే మరో పచ్చి అబద్ధాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అలవోకగా చెప్పేశారు. చరిత్రను వక్రీకరిస్తూ '1947, ఆగస్టు 15న భారత్‌కు స్వాతంత్ర్యం రాలేదు. గతేడాది రామమందిరం ప్రతిష్టాపన జరిగిన జనవరి 22నే అసలైన స్వాతంత్ర్యం వచ్చింది' అని నిస్సిగ్గుగా చెప్పుకున్నారు. వాస్తవానికి 1947లో స్వాతంత్ర్యం రాలేదని ఆర్ఎస్ఎస్ ఇప్పుడు కొత్తగా చెబుతున్న మాట కాదు. 1950కి ముందే నూతన రాజ్యాంగం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ— మనుస్మృతిని అనుసరించాలని చెప్పడం ద్వారా ఈ ప్రక్రియకు తెరతీసింది. 2014లో అధికారం చేపట్టిన నాటినుంచి బిజెపి, సంఘ్‌పరివార్‌లు రాజ్యాంగంపై చేస్తున్న బహుముఖ దాడులు ఈ పదేళ్లలో పెరిగాయే తప్ప తగ్గలేదు. ప్రధాని నరేంద్రమోడి గణతంత్ర దినోత్సవానికి పోటీగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని సెలవిచ్చారు. సినీనటి కంగనా రనౌత్ బిజెపి అధికారంలోకి వచ్చిన 2014లోనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఇటీవల రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్‌పై రాజ్యసభ సాక్షిగా అమిత్‌షా అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో తమకెలాంటి పాత్ర లేదన్న విషయాన్ని మరుగుపరచి, తమకు లేని స్థానాన్ని కట్టబెట్టుకునే ప్రయత్నం తీవ్రంగా చేస్తోంది. కానీ, ఒకసారి చరిత్రలోకి వెళితే— నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు ఈ రాజ్యాంగంపై సంతకం చేశారు. ఓటింగ్ అనంతరం ముసాయిదా ఆమోదించబడింది. ఈ ముసాయిదా 1950, జనవరి 26న రాజ్యాంగంగా మారుతుందని ఆమోదం తెలిపింది. ఆ మేరకు రాజ్యాంగ ముసాయిదా జనవరి 26న రాజ్యాంగంగా చట్ట రూపం దాల్చింది. ఇదీ..చరిత్ర. తెలిసే వక్రీకరణలకు పాల్పడుతున్నారా? దేశ చరిత్ర, స్వాతంత్ర్యం గురించి ఏ సంబంధంలేని బిజెపి, ఆర్ఎస్ఎస్ వక్కాణింపులు ఎలాంటి నిర్ధారణ కాదనేది దేశ ప్రజలకు తెలుసు. రామాయణం, మహాభారతం రాసిన వారు తాము చరిత్ర రాసినట్లు ఎప్పుడూ చెప్పుకోలేదు. ఇవి అపోహలు కాబట్టి. పురాణాన్ని చరిత్రగా భావించడం ప్రమాదకరం అని పలువురు చరిత్రకారులు చెబుతున్నారు. 'భారతదేశం, దేశ లౌకికవాదం—ఆర్ఎస్ఎస్ కంటే బలమైనది. మత విద్వేషాన్ని వ్యాపింపజేస్తున్న ఆర్ఎస్ఎస్‌ను భారత్ ఎప్పటికీ అనుమతించదు' అని ప్రముఖ చరిత్రకారుడు ఇర్ఫాన్ హబీబ్ అన్నారు. బిజెపి సాధనంగా ఆర్ఎస్ఎస్ ఈ ప్రమాదకర పనికి తెగబడుతోంది. ఎన్‌సిఈఆర్‌టి పుస్తకాల్లో సవరణలు చేస్తూ—చరిత్రను చెరిపివేసే ప్రయత్నం చేస్తోంది. నిజానికి భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆర్ఎస్ఎస్ గాని, దాని పూర్వరూపమైన హిందూ మహాసభ గానీ ఏనాడూ పాల్గొనలేదు సరికదా అవకాశం వచ్చిన ప్రతిసారీ బ్రిటిష్ వారికి సహకరించాయి. కనుకనే ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పడం ద్వారా— అదే నిజమని నమ్మించాలనే వ్యర్థ ప్రయత్నం ఆర్ఎస్ఎస్ చేస్తోంది. ప్రజలు తమను ఎన్నుకున్నది అభివృద్ధి కోసమే తప్ప మత ప్రచారం కోసం కాదన్నది 140 కోట్ల పైగా వున్న భారతీయుల మాట. బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష మద్దతుతో చరిత్ర మీద పెద్దఎత్తున సాగిస్తోన్న ఈ దాడిని ప్రతిఘటించడం ద్వారా బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎత్తుగడలను ఎదుర్కోవాలి. సంఘ్‌పరివార్ చేస్తున్న చరిత్ర వక్రీకరణలను ఎప్పటికప్పుడు ఎండగట్టడం లౌకిక, పురోగామి శక్తుల ముందున్న తక్షణ కర్తవ్యం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## అద్దె ఇళ్ల వారికి ఉచిత విద్యుత్, నీరు..!!

మాజీ సీఎం ... ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ మరో కీలక హామీ ప్రకటించారు.

**హోరెత్తుతున్న ప్రచారం :** ఢిల్లీలో ఎన్నికల పైన ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోంది. కొంత కాలంగా చోటు చేసుకున్న పరిణామాలతో ఎవరికి విజయం దక్కుతుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. అధికారం నిలబెట్టుకొనే ప్రయత్నంలో కేజ్రీవాల్ ఉన్నారు. ఈ సారి అధికారం తమదే అనే ధీమాతో బీజేపీ నేతలు కనిపిస్తు న్నారు. కాగా, కాంగ్రెస్ పరిస్థితులు తమకే అనుకూలంగా ఉన్నాయని వాదిస్తోంది. ఇక్కడ సామాజిక సమీకరణాలు...స్థానిక సమస్యలు ప్రధానంగా ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. కాగా, ఆప్ మరోసారి విజయం కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా ఎన్నికల హామీల్లో జాతీయ పార్టీలతో పోటీ పడుతోంది.

**ఉచిత విద్యుత్ – నీరు :** అందులో భాగంగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా మరో హామీని ప్రకటించారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలోని అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. పూర్వాంచల్‌కు చెందిన అనేక మంది కౌలుదారులకు సైతం ఉచిత విద్యుత్, నీటి సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తనకు అద్దెకు ఉండే వారి నుంచి వచ్చిన వినతుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తమకు ఉచిత విద్యుత్, నీరు లేవని వారు వాపోతున్నారని..వారికి ఉపశమనం కలిగించేలా తాము అధికారంలోకి వస్తే కొత్త నిర్ణయాలు ఉంటాయని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

## ఇజ్రాయెల్ మారణ హోమం

మంది మహిళలు, 28 మంది పిల్లలు ఉన్నారు. 265 మంది గాయపడ్డారని గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ అధికార ప్రతినిధి మహ్మద్ బసుల్ తెలిపారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. నిజానికి–హమాస్‌తో ఇప్పటికే కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది ఇజ్రాయెల్. దీనికి ప్రతిగా ఆ మిలిటెంట్ గ్రూప్ చెరలో బందీలుగా ఉన్న తమ దేశ పౌరులను విడిపించుకోవాలనేది షరతు. దీనికి ఇరు పక్షాలు అంగీకరించాయి. కాల్పుల విరమణను కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆమోదించడానికి కొన్ని గంటల ముందు ఈ గగనతల దాడులు సాగాయి. గాజా ఉత్తరప్రాంతంలోని షేక్ రంద్వాన్‌పై ప్రధానంగా ఈ డ్రోన్ దాడులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 115 మంది పాలస్తీనియన్లు దుర్మరణం పాలయ్యారని మహ్మద్ బసుల్ చెప్పారు. గాజా చరిత్రలో డెడ్లియెస్ట్‌గా అభివర్ణించారు. గాయపడ్డ వారిని అల్– అరబ్ అహ్లి, బాప్టిస్ట్ ఆసుపత్రులకు తరలించారు. అత్యవసర చికిత్సను అందిస్తోన్నట్లు పాలస్తీనియన్ రెడ్ క్రీసెంట్ సొసైటీ వెల్లడించింది.

## కీలక భేటీ

స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి నేరుగా ఉండవల్లిలోని సీఎం నివాసానికి చేరుకున్న అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురు నేతలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రితో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరితోపాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు. కాగా, శనివారం రాత్రికి విజయవాడలోని ప్రైవేట్ హోటల్‌లో అమిత్ షా బస చేయనున్నారు. ఆదివారం గన్నవరంలో జరిగే ఎన్డీఆర్ఎఫ్ వేడుకల్లో అమిత్ షా తోపాటు చంద్రబాబు పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 11.30 గంటలకు కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరుకు చేరుకుంటారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 10వ బెటాలియన్ కార్యాలయం కొత్త క్యాంపస్, నేషనల్ ఇనిస్టిట్యూట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ సౌత్ క్యాంపస్‌ను ప్రారంభిస్తారు.

## డిప్యూటీ సీఎంగా లోకేష్!

ప్రభుత్వంలో లోకేష్ చేస్తున్న కృషిని వివరించారు. దీంతో, ముఖ్యమంత్రి స్పందన ఆసక్తి కరంగా మారింది. చంద్రబాబు ఈ సభలో నదుల అనుసంధానం గురించి వివరించారు.

**సీమకు గోదావరి నీరు :** ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన స్వేచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**చంద్రబాబు సమక్షంలో :** ఇదే సభలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబు సమక్షంలో లోకేష్ ప్రస్తావన చేసారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

## ఏపీలో బీజేపీ ఆపరేషన్

కొత్త అధ్యక్షుడి నియామకం పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ పై స్పెషల్ ఫోకస్ పెట్టిన కేంద్ర నాయకత్వం.. పార్టీ ఎదుగుదలకు కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఏపీ పై ఫోకస్ ఏపీలో బీజేపీ సొంతంగా బలం పెంచుకోవటం కోసం కసరత్తు చేస్తోంది. ఇందు కోసం కీలక నిర్ణయా ల దిశగా అడుగులు వేస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం లో బీజేపీ భాగస్వామిగా ఉంది. కూటమి లో ఉంటూనే పార్టీ ఎదిగేందుకు ఇదే సరైన సమయంగా బీజేపీ నాయకత్వం భావిస్తోంది. కేంద్రం నుంచి ఏపీకి వరుసగా అందుతున్న సాయం.. నిర్ణయాలు ప్రజల్లో సానుకూలత పెంచుతున్న ఈ సమయంలోనే పార్టీ బలోపేతం దిశగా వ్యూహాలు సిద్దం చేస్తోంది. ఇందు కోసం ఏపీ నేతలతో పార్లమెంట్ సమావేశాల సమయంలో ప్రత్యేకంగా అమిత్ షా భేటీ కానున్నారు. ఆ సమయంలో పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తారని సమాచారం. బీజేపీ మెగా స్కెచ్ ఏపీలో బీజేపీ బలోపేతానికి ముందుగా సామాజిక సమీకరణాలు.. కలిసి వచ్చే అంశాల పైన పార్టీ నాయకత్వం ఫోకస్ చేసింది. ఇప్పటికే మెగా ఫ్యామిలీ తో బీజేపీ నాయకత్వం సన్నిహిత సంబంధా లు కోరుకుంటోంది. పవన్ తో రాజకీయ మైత్రితో పాటుగా చిరంజీవి కలిసి వస్తే కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. పవన్ సైతం ప్రధాని మోదీ పైన ప్రతీ సందర్భంలో నూ తన అభిమానం చాటుకుంటున్నారు. అదే విధంగా మోదీ సైతం పవన్ సమర్ధతను ప్రశంసిస్తు న్నారు. ఈ సమయంలోనే పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన కసరత్తు చేస్తోంది. కాపు లేదా బీసీ వర్గాలకు రాష్ట్ర పార్టీ నాయకత్వం అప్పగించాలని భావిస్తోంది. ఈ మేరకు ముఖ్య నేతల అభిప్రాయాలు సేకరిస్తోంది. కొత్త అధ్యక్షుడు ఏపీకి కేంద్రం నుంచి అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ కు అనుకూలంగా ఆర్ధిక ప్యాకేజీ లు ప్రకటించారు.

## అసలు లెక్క మొదలు !

అయితే.. ఇప్పుడు ప్లాంట్ యాజమాన్యం, కార్మికులు, కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల పైన అసలు బాధ్యత పెరిగింది. కొత్త లెక్క మొదలైంది.

**ప్యాకేజీ వెనుక :** కేంద్రం స్టీల్ ప్లాంట్ కు రూ11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ ప్యాకేజీలో రూ.10,300 కోట్లు పెట్టుబడిలో భాగంగా పెడతామని, మిగిలిన రూ.1,140 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ లోన్‌లో ప్రాధా న్యత వాటా మూలధనంగా మార్చుతామని కేంద్ర మంత్రి కుమార స్వామి వెల్లడించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అప్పు రూ.35 వేల కోట్లుగా ఉందని, బ్యాంకు రుణాలు, వడ్డీ, సరుకు సరఫరా కు చెల్లింపులు చేయాల్సి ఉందని మంత్రి కుమార స్వామి తెలిపారు. తొలుత బ్యాంకర్లతో సమీక్షిం చామని, ప్లాంట్‌కు సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. అందుకు బ్యాంకులు అంగీకరించలేదని పేర్కొన్నారు. దీంతో, తాను పీఎంఓ – ఆర్ధిక మంత్రితో చర్చించానని చెప్పారు.

**అసలు టార్గెట్ :** ఆర్థిక మంత్రి సూచనలతో ఎస్‌బిఐ నేతృత్వంలో కమిటీ వేశామని, కమిటీ నివేదికపై జిఒఎం చర్చల తరువాత రూ.11,440 కోట్ల ప్యాకేజీకి నిర్ణయం జరిగిందని అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణను మంత్రివర్గం సవాల్‌గా తీసుకుందని, మూడు ఫర్నేస్‌లతో ఈ ఏడాది ఆగస్టు నాటికి92.3 శాతం ఉత్పత్తి సామర్థ్యం లక్ష్యమని పేర్కొన్నారు. రెండేళ్లలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను అప్పుల్లో నుంచి బయటకు తేవడమే ప్రథమ కర్తవ్యమని, పూర్తిస్థాయిలో ప్లాంట్ పునరుద్ధరణ తరువాత సెయిల్‌లో విలీనంపై ఆలోచిస్తామని వెల్లడించారు. దీని ద్వారా ఈ ఏడాది ఆగస్టు నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు 92.3 శాతం మేర ఉత్పత్తి సామర్థ్యం ఇప్పుడు ప్లాంట్ తో పాటుగా అందరికీ అసలు టార్గెట్ గా మారనుంది.

**లక్ష్యం చేరుకుంటారా :** స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు ప్యాకేజీ శాశ్వత పరిష్కారం కాదని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించేందుకు, సెయిల్‌లో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. శాశ్వత పరిష్కారాల కోసం కార్మికుల పోరాటం జరుగుతోందని, ప్యాకేజీ కోసం కాదని స్పష్టం చేస్తున్నాయి. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలకు ప్యాకేజీలు ప్రకటించి, ఆ తరువాత మూసివేసిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేస్తున్నాయి. అయితే, కేంద్రం ఇప్పుడు ఇచ్చిన ప్యాకేజీతో ఇక ప్లాంట్ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని.. ఉత్పత్తి పెంచేలా కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ,చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు నాటికి ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## కూటమిపై ప్రజల్లో

చేయాలని చూస్తారు. అంతే కాదు తనతో పాటు పార్టీలో ముఖ్యులు కూడా పనిచేయాలని కోరుకుంటారు. ఈ విషయంలో ఆయన ఎక్కడా రాజీ పడరు. ఇదిలా ఉంటే ఏడు నెలల కూటమి ప్రభుత్వ పాలన విషయంలో అంతా బాగానే ఉన్నా కొంత మంది ఎమ్మెల్యే తీరు వల్ల అక్కడక్కడ ఇబ్బందులు వస్తున్నాయని అంటున్నారు కొందరు మీడియాకు ఎక్కి మాట్లాడుతున్న తీరుతో పార్టీ ట్రబుల్స్ ని ఫేస్ చేస్తోంది అని అంటున్నారు. రాయలసీమ జిల్లాలో ఒక సీనియర్ నేత ఆ విధంగా వ్యవహరించడం వల్ల పార్టీ కొంత ఇరకాటంలో పడింది. అలాగే కొన్ని చోట్ల కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యేలు అతి ఉత్సాహం చూపించడం వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తోందని టీడీపీ అధినాయకత్వం భావిస్తోంది. దీంతో తాజాగా జరిగిన జిల్లా ఇంచార్జి మంత్రులు ఎంపీల సమావేశంలో బాబు కీలక సూచన చేశారు అని అంటున్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలను వారి పనితీరుని గమనించాలని ఏ ఎమ్మెల్యే అయినా తప్పు చేస్తే ఆ బాధ్యతను ఇంచార్జి మంత్రులే వహించాలని స్పష్టం చేసినట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్యేలు అంతవరకూ రాకుండా ముందే చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతే కాదు జిల్లాలో ఇంచార్జి మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు పూర్తిగా కో ఆర్డినేషన్ తో పనిచేయాలని కూడా బాబు దిశా నిర్దేశం చేశారు. ఏ జిల్లాకు ఆ జిల్లా ఇంచార్జి మంత్రి అక్కడ ఉండే క్షేత్ర స్థాయి సమస్యలను చూసి పరిష్కరించాలని కూడా బాబు బాధ్యతలు అప్పగించారు. అంతా కలసి పార్టీని ఏక తాటిపై ఉంచేలా చూడాలని అన్నారు. ఇది చాలా అవసరమని కూడా బాబు గట్టిగానే చెబుతున్నారు. సాధారణంగా అధికార పార్టీలో ఎమ్మెల్యేలను ఎంపీలకు మధ్యనే గ్యాప్ ఉంటుంది. అధికారాల విషయంలో వివాదాలు వస్తాయి. అలాగే పథకాలు కార్యక్రమాలు ప్రోటోకాల్ విషయంలో పొరపొచ్చాలు వస్తాయి. దాంతో అవి హద్దులు తాటితే వర్గ పోరుగా మారుతుంది. వైసీపీ అయిదేళ్ళ పాలనలో అదే జరిగింది. దాంతో టీడీపీ ఇపుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది అని అంటున్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోకి ఎంపీ వస్తారు. ఆయన మొత్తం ఎమ్మెల్యేలతో సఖ్యతగా ఉండాలి. అయితే ఎమ్మెల్యేలు ఎంపీని తమ పరిధిలోకి రాకుండా చూసుకుంటారు. అక్కడే వస్తోంది వివాదం. దీంతోనే బాబు ఈ విధంగా ఆదేశించారు అని అంటున్నారు. ఇక క్షేత్ర స్థాయిలో కూడా అనేక విషయాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేల జోక్యం ఉండాల్సిన చోట ఉండకూడని చోట అని రెండు రకాలుగా బాధ్యతలు ఉంటాయి. వీటిని కూడా ఇంచార్జి మంత్రులు గమనించి వారిని దారికి తేవాల్సిన బాధ్యతలను బాబు అప్పగించారు అని అంటున్నారు.

## తేల్చేద్దాం-పవన్ సీరియస్

కేసుల వివరాలతో తనకు మూడు వారల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఉద్యోగుల పనితీరుపై సున్నితమైన విజిలెన్స్ ఉండాలని..ఉద్యోగులు అప్రమత్తంగా పనిచేయడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అయితే ఉద్యోగులపై నమోదవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖాపరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉండడం ఉద్యోగుల పనితీరుపై ప్రభావం చూపుతోందని పవన్ పేర్కొన్నారు. కేసుల జాప్యం వెనుక తన పరిధిలో ఉన్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖల్లో విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన కేసుల వివరాలు, అవి ఎంత కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి, అందుకు గల కారణాలపై మూడు వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న విషయాన్ని అధికారులు పవన్ దృష్టికి తెచ్చారు. దీంతో, పవన్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అపరిష్కృత కేసుల వల్ల అధికారులు, సిబ్బంది ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేక పోతున్న విషయం చర్చకు వచ్చింది. వీటి కారణంగానే పదోన్నతుల్లో వెనుకబడిన అధికారులు కూడా ఉన్నారని గ్రహించారు. విచారణ వేళ తగిన పత్రాలు అందుబాటులో ఉండటం లేదని.. దీని కారణంగా జాప్యం జరుగుతోందని అధికారులు వివరించారు. మూడు వారాల సమయం దీంతో, తన శాఖల పరిధిలో విజిలెన్స్ నివేదిక ఆధారంగా తీసుకునే చర్యల్లో వేగం పెంచేందుకు పవన్ ప్రత్యేక మార్గదర్శకాలను సూచించారు. ఏదైనా విషయంలో అధికారులు, సిబ్బందిపై ఆరోపణలు వస్తే ప్రాథమిక విచారణ పకడ్బందీగా జరపాలన్నారు. ప్రాథమిక విచారణలో బలమైన సాక్ష్యాలు సేకరించాలని.. విచారణ అధికారికి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగికి మధ్య సన్నిహిత సంబంధాలు లేకుండా తొలి దశలోనే నిరోధించాలని స్పష్టం చేశారు. శాఖల్లోని అన్ని విజిలెన్స్, నాన్ విజిలెన్స్ కేసులను సరైన రీతిలో తిరిగి విచారించి, వేగంగా పరిష్కరించేందుకు శాఖాధిపతులు దృష్టి సారించాలని పవన్ ఆదేశాలు ఇచ్చారు. మూడు వారాల తరువాత ఈ కేసుల విషయంలో తదుపరి కార్యాచరణ ఖరారు చేయనున్నారు.

## 21తో 11.. లెక్క సరిపోయింది !

మోడీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. దాంతో ప్రైవేట్ ఉరి కంబం మీద వేలాడుతుంది అనుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ శాశ్వతమైన ఊపిరిని పోసుకుని అద్వితీయ బలంతో ముందుకు దూసుకుపోయేందుకు మార్గం సుగమం అయింది. ఇదిలా ఉంటే విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఇంతటి భారీ ప్యాకేజిని సాధించడం ద్వారా ఏపీ ప్రభుత్వం అతి పెద్ద విజయమే సాధించింది అని అంతా అంటున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా జూన్ 12న ప్రమాణం చేసినప్పటి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. ఆయన ఎపుడు ఢిల్లీ పర్యటనకు వెళ్ళినా స్టీల్ ప్లాంట్ విషయం మీదనే ప్రధాని నరేంద్ర మోడీ అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో మాట్లాడుతూనే ఉన్నారు. ఇక కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి తో బాబు ఇదే విషయం మీద చాలా ఒత్తిడి పెట్టారు. మొత్తానికి కేంద్ర పెద్దల వద్ద బాబు పెట్టిన ఒత్తిడి పనిచేసింది. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ కి భారీ ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది అని అంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయానికి వస్తే నష్టాల అంపశయ్య మీద ఉంది. ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంటోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 7.3 మిలియన్ టన్నుల ఉక్కును కలిగి ఉన్నప్పటికీ ఎంతో విలువైన కర్మాగారంగా ఉన్నప్పటికీ అధిక నష్టాలే నమోదు అవుతూ వస్తున్నాయి. ఇక స్టీల్ ప్లాంట్ నష్టాలను ఒక్కసారి చూస్తే కనుక 2023–24లో రూ. 4,848.86 కోట్లు మరియు 2022–23లో రూ. 2,858.74 కోట్లుగా లెక్కలు చెబుతున్నాయి. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఉక్కు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కుమారస్వామి విశాఖ స్టీల్ ప్లాంట్ ని సందర్శించారు. ఆనాడు కేంద్ర మంత్రి ముందుకు వచ్చిన ప్రతిపాదనలు చూస్తే స్టీల్ ప్లాంట్ కష్టాలు ఆర్థిక నష్టాల నుంచి బయటపడేందుకు రూ.18,000 కోట్ల ఆర్థిక సహాయం అవసరమని నిర్ధారించారు. ఆ వెంటనే కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జిఎస్‌టి బకాయిల కోసం రూ. 500 కోట్లు ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద రెండు విడతలుగా ముడిసరుకు సేకరణ కోసం రూ. 1,150 కోట్ల అత్యవసర సహాయాన్ని అందించింది. అయితే ఉక్కు కర్మాగారం లేచి నిలబడేందుకు అవసరమైన భారీ ప్యాకేజీ విషయం మాత్రం అలాగే ఉండిపోయింది. చివరికి అనేక చర్చలు జరిగిన తరువాత కేంద్రం రూ. 11,440 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీని ప్రకటించింది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చేందుకు అవకాశాలు రెట్టింపు అయ్యాయి. ఈ విజయం పూర్తిగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వానికి ఇవ్వాల్సిందే అని అంతా అంటున్నారు. అంతే కాదు ఏపీ ప్రజలు విజ్ఞతతో కూటమికి ఇచ్చిన 21 ఎంపీ సీట్ల బలం పవర్ ఏంతో ఈ విధంగా తెలిసినట్లు అయింది. ఈ ఎంపీలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతివ్వడం ద్వారా ఏపీ ఇప్పుడు అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు చర్యలు తీసుకుంటోంది అని అంతా అంటున్నారు

## లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలకి

వారి మాదిరిగా ఆరుబయట ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు తదుపరి భక్తులు శిఖర దర్శనం చేసుకుంటారని తెలిపారు. స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు తిలకించేందుకు 12 ఎల్ ఈ.డి స్క్రీన్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ తిలకం ఏర్పాట్లు కూడా చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ కొరకు కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. వైదిక కార్యక్రమాలు అర్చకులు ద్వారా చేపడతారన్నారు దేవాలయంలో విఐపి, శీఘ్ర సాధారణ దర్శనాల కొరకు మూడు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 వ తేదీ అక్షింతల సేకరణ పంపిణీ కార్యక్ర మాలు, స్వామివారి రథోత్సవం 16 కాళ్ళ మండపం వరకు కొన సాగుతుందన్నారు. 9,10, 11 తేదీలలో గ్రామోత్సవాలు స్వామి వారి దర్శన కార్యక్రమాలు ఉంటాయన్నారు 12వ తేదీ స్వామివారి చక్రవారి సముద్ర స్నానం ఉదయం 8 గంటల నుండి సంప్రోక్షణ స్వామి అర్చన కార్య క్రమాలతో నిర్వహిస్తారని తెలిపారు 13వ తేదీ తెప్పోత్సవం కార్యక్రమం నదీ విహారం మూడు రౌండ్ల తెప్పోత్సవం కార్యక్రమాలను సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఆర్టీసీ అధికారులు భక్తుల సౌకర్యార్థం బస్సులను దేవాలయం వరకు నడిపేందుకు గల అవకాశాలు సాధ్యాసాధ్యులపై ప్రాథమిక సర్వే ఆర్ అండ్ బి ఆర్ టి సి అధికారులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆ ప్రకారం బస్సులు నడపాల్సి ఉంటుందన్నారు. స్నాన ఘట్టాల భక్తుల భద్రత కొరకు మత్స్యశాఖ 4 రిస్క్యూ బోట్లు 100 మంది ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని. స్థానిక పోలీసులు మెరైన్ పోలీసులు సమన్వయంతో భక్తుల శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు దేవస్థానం బయట బారికేడింగులు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు అంతర్గత రోడ్లు సీసీ కెమెరాలు కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయా లని, పబ్లిక్ అడ్రస్ సిస్టం లైటింగ్ భక్తుల సంచరించే రహదారి పొడవునా ఏర్పాటు చేయడంతోపాటు భక్తుల సౌకర్యార్థం బట్టలు మార్చుకునే షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు, కంట్రోల్ రూమ్ నుండి భక్తుల రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు 60 తాత్కాలిక మరుగు దొడ్లు తోపాటుగా త్రాగు నీటి వసతి సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాల న్నారు. డిపిఓ పారిశుధ్య కార్యక్రమాలకు పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు రూట్ మ్యాప్స్ షెడ్లు దేవాలయ ప్రాంగణం భక్తుల సౌకర్యార్థం వివిధ మార్గాలను హెచ్చరికలను సూచించే సైనింగ్ బోర్డులు తయారీ తదితర కార్యక్రమాలను ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. ట్రాన్స్కో వారు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగించాలని అదే విధంగా ప్రత్యామ్నాయ జనరేటర్ ఏర్పాట్లు కూడా చేసుకోవాలని ఆదేశించారు. రథోత్సవానికి వీలుగా మాడవీధులలో విద్యుత్ వైర్లను తొలగించి రథోత్సవం ముగిసిన పిదప విద్యుత్తు సరఫరాను పున రుద్ధరించాలన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ ఐదు ప్రాథమిక వైద్య శిబిరా లను వైద్యులతో నిర్వ హించడంతోపాటు అత్యవసర సేవల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు అబ్కారీ అధికారులు మద్యం షాపులను 10 రోజులు పాటు మూసివేయించాలన్నారు భక్తులకు సూచనలు చేసేందుకై జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్సిసి స్కౌట్ విద్యార్థులను ఎంఈఓలను డ్రిల్ మాస్టర్ లను నియమించాలన్నారు జిల్లా ఎస్పీ బీ కృష్ణా రావు మాట్లాడుతూ కళ్యాణోత్సవాలు తెప్పోత్సవాలు స్వామి వారి సముద్ర స్నాన ఘట్టాల ప్రక్రియ లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అధికారులందరూ పూర్తి సమన్వయం పాటించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు కూడా ఉత్సవాలు నిర్వహణలో భాగస్వాములు అవు తారని తెలిపారు. డి ఐ పి ఆర్ ఓ నేతృత్వంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఉత్స వాలు కవరేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మాధవి, అడ్మిన్ ఎస్పీ ప్రసాద్, డీఎస్పీలు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ జనవరి/19/2025

www.viswamvoice.com






## పేదవాడి అభివృద్ధిని ఆకాంక్షించిన
# రాజకీయ నాయకుడు ఎన్టీఆర్

**కోటి సభ్యత్వాలతో ఎన్టీఆర్ కు నిజమైన నివాళి .. ఎన్టీఆర్ జీవితం ఎంతోమందికి ఆదర్శం**

**సంస్కరణలకు, సంక్షేమానికి ఆద్యుడు.. ఎన్టీఆర్ బాటలో నడుస్తున్న చంద్రబాబు, లోకేష్**

**రాజమండ్రి సిటీ ఎప్పటికీ టీడీపీ కంచుకోట.. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**

**ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా టీడీపీ నేతలు నివాళి**

**రోగులకు పండ్లు పంపిణీ... అన్న క్యాంటిన్‌లో పేదలకు భోజనం పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జీవితం ఎంతోమందికి ఆదర్శమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) అన్నారు.ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని పేర్కొన్నారు. ఈసారి కోటికి పైగా టీడీపీ సభ్యత్వాలు చేయించిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్టీఆర్ కు ఉన్నతమైన నివాళి అర్పించారని పేర్కొన్నారు. లోకేష్ సమర్థత కలిగిన నాయకుడని రికార్డు స్థాయిలో కోటికి పైగా సభ్యత్వాలు చేయించడం ద్వారా నిరూపించుకున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు. ఎన్టీఆర్ చూపిన బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మనవడు నారా లోకేష్ నడుస్తున్నారని చెప్పారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేందుకు,వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశంలో ఎంతోమంది నాయకులు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. పేదలకు పెన్షన్లు, కిలో రూ. 2 కే బియ్యం, పక్కా గృహాలు తదితర సంక్షేమపథకాలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రిగా కలకాలం గుర్తుండిపోతారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో తిరిగి గాడిన పడుతోందని, కేంద్రం విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని, రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సహకరిస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. కేంద్రసహకారంతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతోందని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజల సహకారంతో రాజమండ్రి సిటీ నియోజకవర్గం ఎప్పటికీ టీడీపీ కంచుకోటగానే ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆర్యాపురం బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు మాట్లాడుతూ టీడీపీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ సొంతమన్నారు. రాజకీయాలలో నైతిక విలువలు పాటిస్తూ, ప్రతి పేదవాడి అభివృద్ధిని ఆకాంక్షించిన రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేదవాళ్లకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనికుడు అని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటిన్‌లో పేదలకు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా కమిటీల నాయకులు, నగర కమిటీల నాయకులు, మహిళా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు
# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

**ప్రతినెలా మూడో శనివారం..స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్**



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** ప్రజారోగ్య పరిరక్షణ స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ తో పరిసరాలు పరిశుభ్రత వల్ల అందరి ఆరోగ్యం పరిరక్షించబడుతుందని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు అన్నారు. శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించిన, ర్యాలీని బత్తుల దంపతులు ప్రారంభించారు. అనంతరం బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు రోడ్లను, చుట్టుపక్కల పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కంటే ఎంతో మిన్నగా నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అధిక నిధులను అందజేస్తున్నారన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులతో కాకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలోనూ పరిసర ప్రాంతాల్లోనూ తప్పనిసరిగా పారిశుధ్య పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రధాన రహదారి మీదుగా స్వచ్ఛంద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, వివిధ శాఖల అధికారులు, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలమ్మ జాతరలో పోలీస్ ఆంక్షలు పాటించాలి

**జాతర మహోత్సవాల కమిటీకి సిఐ,ఎస్ఐలు సూచనలు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీన రాయవరంలో జరుగు శ్రీ పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల జరుగుతున్న సందర్భంగా పోలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరం వెలమ కమ్యూనిటీ హాలులో శనివారం ఎస్సై డి సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం వేడుక సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండపేట రూరల్ సీఐ పి దొర రాజు పాల్గొని గుడి కమిటీ సభ్యులతో మాట్లాడుతూ పోలం అమ్మవారి జాతరలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాబట్టి కమిటీ సభ్యులు సహాయ సకారాలు అందించాలని కోరారు. అలానే కూడా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, జాతరలో ఎటువంటి అశ్లీల నృత్యాలు, అసభ్యకర కార్యక్రమాలుకు తావు లేకుండా సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని జాతర జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సిఐ సూచించారు. ఈ జాతర వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సోమేశ్వరం-మాచవరం సెంటర్, లొల్ల-రామవరం రోడ్డు, తొస్సిపూడి -అనపర్తి వంటి ప్రధాన కూడళ్ళ వద్ద ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 21వ తేదీ మధ్యాహ్నం నుండి 22వ తేదీ ఉదయం వరకు రాయవరం మీదుగా వెళ్లే వాహనాలు పోలీసు వారు సూచించు డైవర్షన్ మీదగా వెళ్ళవలసిందిగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య శుభ్రతే ధ్యేయంగా వివిధ శాఖల అధికారులు ప్రతిజ్ఞ



**రామవరం విశ్వం వాయిస్ న్యూస్ న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఉన్నత అధికారుల ఆదేశాలను అనుసరించి స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమమును రాయవరం ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము వద్ద శనివారం స్వచ దివాస్ పురస్కరించుకుని కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో కీర్తిన్ స్పందన పరిసర ప్రాంతాలను, సెక్షన్‌లను శుభ్రపరచారు. మండల కార్యాలయ ప్రాంతంలో గల వివిధ ప్రభుత్వ కార్యాలయ ములు సిబ్బంది అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞలను చేసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమునకు నాంది పలికారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం కొనసాగించుటకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో ఈవో పిఆర్ఆర్డి శ్రీనివాస్, ఎన్ఆర్ఈజీఎస్ (ఏపీవో) సుధారాణి, ఎపిఎం కోటిపల్లి నాగేశ్వరరావు, సీసీ నాజర్, ఆయా గ్రామాల వివో ఏలు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మూడో శనివారం
# స్వచ్ఛ ఆంధ్ర -స్వేచ్ఛ దివాస్ పాటిద్దాం

**స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు,ఆదివాసీ జేఏసీ నాయకులు**



**దేవిపట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** ఇందుకూరు రెవెన్యూ గ్రామపంచాయతీ సర్పంచ్ కోసు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,ఇందుకూరు రెవెన్యూ గ్రామంలో ఉన్న చెత్త నుండి విద్యుత్ తయారి కేంద్రం వద్ద స్వేచ్ఛ ఆంధ్ర స్వేచ్ఛ దివాస్ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా దేవీపట్నం ఎంపీడీవో డిఎన్.రత్నకుమారి, దేవి పట్నం మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రశాంతి పాల్గొన్నరన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో డిఎన్.రత్నకుమారి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఇకపై ప్రతి మూడు శనివారం స్వేచ్ఛ ఆంధ్ర - స్వేచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.ఈనెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి అధికారులు వరకు ప్రతి ఒక్కరు అంకిత భావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సత్ఫలితలను ఆశిస్తూ ఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెలకొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ తోను,ఫిబ్రవరి మాసంలో సోర్స్ రిసోర్స్ థీమ్ తోను,మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ - ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను,ఏప్రిల్ లో ఇ - చెక్ థీమ్ తోను,మే లో నీరు మీరు థీమ్ తోను,జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను,జూలై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను,ఆగస్టులో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను,సెప్టెంబర్ లో గ్రీన్ ఏపి థీమ్ తోను,అక్టోబర్ లో క్లీన్ ఎయిర్ థీమ్ తోను,నవంబర్ లో పెర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజిన్ థీమ్ తోను,మరియు డిసెంబర్ మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,దేవీపట్నం బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,కట్టా రాజు,కురుపల్లి త్రిమూర్తులు,కానూరు రామకృష్ణ,కానూరు సత్యనారాయణ,మదాల షణ్ముఖ సాయి,జి.వీరబాబు, బదిరెడ్డి త్రిమూర్తులు,బదిరెడ్డి దుర్గాప్రసాద్,కొట్టం లక్ష్మణ్, మన్నేపల్లి నాగేంద్ర,ఈరేటి రమణ,బందులు సతీష్,ఈరేటి రాంబాబు,ఇన కోటి ఏడుకొండలు,గ్రామపంచాయతీ సెక్రెటరీ పద్మశ్రీ,అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి షర్మిల, సర్వేయర్ జయలలిత,వెటర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సత్య వేణి,మహిళా పోలీసు రాజేశ్వరి మొదలైన వారు పాల్గొన్నారు.

# పాసాలమ్మ అన్నవితరణకు లక్ష రూపాయలు

**మతం కన్నా మానవతమే ప్రధానం... వందమంది మహిళలకు చీరలు**



**కోరుకొండ, విశ్వంవాయస్ న్యూస్:** కాపవరం గ్రామదేవత మాతృశ్రీ పాసాలమ్మ జాతర మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసినట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. శనివారం పాసాలమ్మ జాతర పురస్కరించుకొని గ్రామోత్సవాన్ని నిర్వహించడానికి రథంపై అమ్మవారిని వివిధరకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శనివారం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, రామసేన సభ్యులు పాసాలమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పాసాలమ్మ ఆలయాన్ని సందర్శించి, కోరుకొండ మండల ప్రజలకు అన్ని విషయాల్లో, ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని కంబాల భరోసా ఇచ్చారు. అనంతరం కంబాల మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా తమ రామసేన అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. మతం కన్నా- మానవత్వం మిన్న అన్న నినాదంతో తాము కులమతాలకు పార్టీలకు అతీతంగా మాధవ సేవకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. పాసాలమ్మ జాతర సందర్భంగా నిర్వహించే అన్న వితరణకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, 100 మంది మహిళలకు చీరలు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు,రామసేన సభ్యులకు పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి గ్రామోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, ఎన్డీఏ నాయకులు, ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వేదురుపాక గ్రామం గాడ్ 89వ జన్మదిన వేడుకలు





**రాయవరం విశ్వం వాయిస్ న్యూస్ :** వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి గాడ్ 89వ జన్మదిన వేడుకల్లో భాగంగా రెండవ రోజు శనివారం శ్రీదేవి భూదేవి సమేత విజయ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మేడూరి శ్రీనివాసాచార్యులు, పరాంకుశం బదరి శ్రీనివాసాచార్యులు, ఖండవిల్లి పవన్ కుమార్ ఆచార్యులు, మురళీకృష్ణమాచార్యులు తదితర పండితులు వెంకటేశ్వర కళ్యాణం లో భాగంగా పుణ్యాహవాచనం, కన్యావరణం, అంకురారోపణ,అగ్ని ప్రతిష్టాపన,హెూమం, మంగళసూత్ర ధారణ, తలంబ్రాలు తదితర పూజాధికాలతో స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి గాడ్ భక్తులనుదేశించి ఆధ్యాత్మికత ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వివి బాపిరాజు,విజయ దుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదె భాస్కర నారాయణ, సత్య వెంకట కామేశ్వరి,పి.సత్య కనకదుర్గ,బి.రమ,పిఆర్ ఓ బాబి,కందర్ప హనుమాన్,ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం విజయదుర్గా అమ్మవారికి విశేష పుష్పార్చన, కుంకుమార్చన,వివిధ హారతులు నిర్వహించారు. విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ జన్మదిన వేడుకలలో ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాలంటీర్ టీచర్స్‌కు
# అవగాహన సదస్సు



**రాయవరం విశ్వం వాయిస్ న్యూస్ :** వాలంటరీ టీచర్లకు ఒక్కరోజు అవగాహన సదస్సు ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము సమావేశ మందిరంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ కీర్తి స్పందన వారి ఆధ్వర్యంలో వుల్లాస్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. రాయవరం మండల పరిధిలోని వాలంటీర్ టీచర్లకు ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి స్పందన మాట్లాడుతూ టీచర్స్ అందరు విద్యార్థులుకు చదువుతో క్రీడలపై ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు యొక్క ఆరోగ్యం విష్యంలో ప్రతి రోజు శ్రద్ధ ఉంచాలని పేర్కొన్నారు. టీచర్స్ కాకుండా తల్లితండ్రులు కూడా పిల్లలు పై అబ్రవేషన్ ఉండేలా తల్లితండ్రులుకు అవగాహన కల్పించే విధంగా పేరెంట్స్ మీటింగ్స్ లాంటివి ఏర్పాటు చేసి తద్వారా వివరించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ అధికారి,జి. భాస్కర్ రావు, ఏపీఎం,వెలుగు నాగేశ్వరావు, సిసి నాజర్ హుస్సేన్ వివిధ గ్రామాల నుండి విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



## వెలుగొట్ల కుటుంబాన్ని పరామర్శించిన వంటిపల్లి పాపారావు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** వెలుగొట్ల కుటుంబాన్ని పరామర్శించిన వంటిపల్లి మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ స్వర్గీయ వెలుగొట్ల భీమేశ్వరావు సతీమణి వెలుగొట్ల పద్మావతి ఇటీవల కాలం చేయడంతో కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు శనివారం నాడు కొత్తసెంటర్లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పద్మావతి చిత్రపటానికి పాపారావు నివాళులు అర్పించి ఆమె కుమారులైన వెలుగొట్ల సుబ్బారావు, వెలుగొట్ల రామకృష్ణలను ఆయన పరామర్శించారు.




## ఆత్రేయపురం మండలంలో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట కొత్తపేటనియోజకవర్గ ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలోని స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఎంపీడీవో రామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యమని ఎంపీడీవో అన్నా రు. ర్యాలీ గ్రామంలోని జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్య క్రమంలో పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. ముఖ్యమంత్రి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్‌లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మండల, గ్రామ స్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






ఆదివారం 19/జనవరి/2025
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## ఎన్టీఆర్‌ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**- ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి**



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి , నట సర్వభౌమ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి పురస్కరించుకుని మండలంలో తెలుగుదేశం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పుల్లేటికుర్రులో, కే పెదపూడి గ్రామంలో, అంబాజీపేటలో మండలంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదలకు ఆహార భద్రత పక్క నివాస గృహాలు కల్పించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి స్థిర నివాసం ఏర్పర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణపతి వీరరాఘవులు, రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ బొంతు పెదబాబు, నాగబత్తుల వెంకట సుబ్బారావు, దొమ్మేటి రామారావు, ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య, చిన్నం బాల విజయరావు, పెదపూడి శ్రీనివాసరావు, ఉందుర్తి పరం జ్యోతి, పి. గన్నవరం నియోజవర్గం కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, ఎంపిటిసి పబ్బినేడి రాంబాబు, కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి శంకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు: ఎమ్మెల్యే సత్యానందరావు

**- నాడు ఒక్కడై స్థాపించిన పార్టీ**

**- నేడు కోటి దాటిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యత్వాలు**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్,బ్రెడ్ పంపిణీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఎన్టీఆర్ నాడు ఒక్కడై స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు కోటికి పైగా సభ్యత్వాలతో తెలుగుదేశం కుటుంబం ఏర్పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే సత్యానందరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే ఒక సంచలనం అని పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తెలుగు ప్రజలు మన్ననలు పొంది ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి సంచలనం సృష్టించి పాలనలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. ఆనాటి భూస్వామ్య వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు.సామాన్యుడు రాజకీయాల్లోకి వచ్చాడంటే అది ఎన్టీఆర్ చలవే అని తెలిపారు.ప్రజలకు ఎన్టీఆర్ అందించిన సేవలు,నాటి పథకాలే నేడు ప్రజలకు అందుతున్న పథకాలని సత్యానందరావు కొనియాడారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రూట్స్,బ్రెడ్ పంపిణీ**

ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి తో కలిసి రోగులకు బ్రెడ్,ఫ్రూట్స్ పంపిణీ చేశారు.

**రక్తదాన శిబిరానికి ప్రారంభించిన ఎమ్మెల్యే, రెడ్డి అనంతకుమారి**

యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట



ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు రెడ్డి అనంత కుమారి కలసి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని సత్యానందరావు అభినందించారు. దాతలకు ఫ్రూట్స్ మరియు మేమెంటోలను అందజేశారు.

**దుప్పట్లు పంపిణీ మరియు అన్నదానం**

పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కొత్తపేట పంచాయితీ ఆవరణలో వృద్ధులకు ఎమ్మెల్యే సత్యానందరావు,యువ నాయకులు బండారు సంజీవ్ దుపట్లను పంపిణీ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సత్యానందరావు ప్రారంభించి భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు,కరుటూరి నరసింహారావు,కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల పట్టాభి,ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు మరియు కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వంతెన ఇరువైపులా. రిటర్నింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టండి



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం కు వెళ్లే దారిలో ప్రమాద భరితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం రాష్ట్రంలో పేరుగాంచిన. శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి టెంపుల్ కు. ప్రతి శనివారం కూడా సుదూర ప్రాంతాల నుంచి వివిధ రకాల వాహనాలపై స్వామివారి దర్శనార్థం వస్తూ పోతూ ఉంటారు. ఈ యొక్క టెంపుల్ కి వెళ్లే మార్గం వంతెన వద్ద రోడ్డు కొట్టుకుపోయి ఇరువైపులా ప్రమాద అంచున టర్నింగ్ లు ఉన్నవి. దయచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి దృష్టి సారించి. ధవలేశ్వరం సర్కిల్లో పరిధిలో ఉన్నటు వంటి ఈ వంతెన ఇరువైపులా. రిటర్నింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టే.మట్టి కొట్టుకుపోకుండా ముందస్తు చర్యగా ఈ యొక్క గొయ్య ను పూడ్చి పెట్టండి వాహనదారులందరికీ ఎవరికీ ఏ విధమైన ప్రాణ నష్టం జరగకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిని కోరుచున్నాను. ముందుగా ఈ యొక్క ప్రదేశంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము అని భక్తులు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పరిసరాల పరిశుభ్రతకై ప్రజలందరూ సహకరించాలి

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పౌరులందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు నిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు పరిసరాల పరిశుభ్రతపై ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, న్యాయ వాదులు, స్వచ్చంద సేవా సంస్థలు తదితరుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇళ్లతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. రామ చంద్రపురం నియోజకవర్గాన్ని పరిశుభ్ర నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వామిలవ్వాలని పిలుపునిచ్చారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన దోమలు పెరగడం.. తద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. కొంత సమ




యాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కేటాయించాలని తద్వారా ప్రజలందరి ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలో మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా స్వచ్ఛ్ ఆంధ్రగా తీర్చిదిద్దుకోవడంలో ప్రజలందరూ భాగస్వామ్యం అవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారందరితో వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించేలా మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి అఖిల, రామచంద్రపురం మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు, రామచంద్రపురం మండల న్యాయ సేవాధికార సంఘం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘన ద్రవ పదార్థాల రీసైక్లింగ్‌కి

## కావలసిన భూమిని సేకరించండి

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం, పరిసర గ్రామాలలోని ఘన ద్రవ పదార్థాల వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి



రీసైక్లింగ్‌కు వీలుగా అవసరమైన భూమి సేకరణ కు చర్యలు చేపట్టాలని స్థానిక మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగం గా స్థానిక పట్టణ పరిధిలోని 29వ వార్డు నందు ఈదరపల్లి బైపాస్ రోడ్లో గల డంపింగ్ యార్డును ఆయన స్థానిక శాసనసభ్యులు మరియు అమ్ముడా చైర్మన్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీ లించారు. చెత్తాచెదారాలను తగలబెడితే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని చెత్తాచెదారాలను తగులు పెట్టరాదని పట్టణ పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. పట్టణానికే కాకుండా చుట్టు పక్కల పరిసర గ్రామాల నుండి వచ్చే వ్యర్థాలను కూడా స్థానికంగా డంపింగ్ చేసి రీసైక్లింగ్ చేసేందుకు అనువైన విధంగా అదనంగా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ఎ ఆనందరావు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు అల్లాడ స్వామి నాయుడు మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

# స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్‌కు శ్రీకారం

**- అందరి సమష్టి కృషితో స్వచ్ఛ కొత్తపేటగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్తపేట స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో సత్యానందరావు పాల్గొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేడు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారులు వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వాములు అవుతున్నారని వారితో పాటు ప్రజలంతా ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. 12 నెలలకు సంబంధించి జనవరి నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్, కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లా యువతలో మార్పు మొదలయ్యింది

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వివాదాలకు ఫుల్ స్టాప్ పెడుతున్నారు, అన్నా అన్నా అంటూ ఒకే మాట వినిపించారు, వెంట్రుకోన యువకుల సమయ స్ఫూర్తి హేట్సాప్, మనలో మనం ఇకముందు గొడవ పడకూడదు అని సదుద్దేశంతో హైకోర్టు ఉత్తర్వులను గౌరవిస్తూ అధికారుల మాటలను తూచా తప్పకుండా పాటించి తమంతట తాము గానే గౌరవ అంబేద్కర్ విగ్రహాన్ని కాలువ గట్టు, ఎంట్రుకోన గ్రామం అల్లవరం నుండి తొలగించి తమ పేటలోనికి పట్టికెళ్ళి అక్కడే ఏర్పాటు చేసుకుంటామని తెలిపిన పొలమూరు వారి పేట ఎంట్రుకోన గ్రామం యువత...ఇది భావితరాలకు ఆదర్శం..... అందరూ కలిసి ఉండాలనే సదుద్దేశంతో ఈ మంచి ప్రయత్నం ఇకముందు కోనసీమలో అన్ని కులస్తుల నాయకులందరూ ఆదర్శంగా తీసుకోవాలని,



ఎవరికి చెందిన నాయకుల విగ్రహాలు వారి స్థలాలలోనే పెట్టుకుంటే ఎవరికి ఇబ్బంది ఉండదని కోనసీమలో ఎక్కడ చిన్నపాటి గొడవలు కూడా జరగవని, ఇకముందు అన్ని కులస్తుల వారు కలిసి మెలసి ఉండవచ్చునని పలవురు కోరుకుంటున్నారు.

## కోలాహలంగా మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు జన్మదిన వేడుకలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు పుట్టినరోజు సందర్భంగా అమలాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి గుడి వద్ద అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటెద్దు బాబి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రుద్ర రాజు పేరు మీద పూజలు జరిపి అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ కేక్ కట్ చేసిన అనంతరం అక్కడ విచ్చేసిన పేదలకు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాస్, నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు ,జోగి అర్జున్ రావు ,పోలిశెట్టి హరిబాబు, దేశనీడి



భాస్కరరావు, సాధనాల చిన్న సత్యనారాయణ, మొల్లేటి వెంకటేశ్వరరావు ,ఏలేశ్వరం రాధాకృష్ణ, పండు సత్యనారాయణ అడపా మాచరయ్యా, రొక్కల సత్యనారాయణ, సోమరాజు నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



# పంపన ప్రసాద్ నేత్రదానం

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంకు చెందిన ప్రముఖ ఎల్ఐసి ఏజెంట్ పంపన ప్రసాద్ ఆకస్మికంగా మృతి చెందారు. భార్య కుమారుడు , తమ్ముడు బుజ్జి లతో తాళ్లరేవు లయన్స్ క్లబ్ సభ్యులు నరేంద్ర సంప్రదించి నేత్ర దానం చేయడానికి ప్రోత్సహించారు. కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ కార్నియాలను ఐ బ్యాంక్ టెక్నీషియన్ రవి సేకరించారు. ప్రసాద్ కుటుంబ సభ్యులు బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, కాటాడి రమేష్, శ్రీనివాస్, దొర, మోహన్, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు, స్థా నికులు పరామర్శించారు.




## కత్తిపూడిలో అర్ధరాత్రి రవాణా శాఖ "వాచ్ అండ్ గో"

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్న 36వ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక రోడ్డు రవాణా శాఖ కార్యాలయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి ప్రత్యేక రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టరు కె.వి.నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.







# శంఖవరం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌కు శ్రీకారం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్ది ఆపై దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగాద్దు పెట్టుకుంది. ఇందుకోసం ప్రతినెలా మూడో ీ 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్' కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్ర తోస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు తగిన శ్రద్ధ తీసుకోవాలని, ఒక్కో నెల ఒక్కో స్లమ్ థీమ్‌తో కార్యక్రమాన్ని చేపట్టాలన్న ప్రభుత్వ నిర్దేశానుసారం జనవరి నెలకు సంబంధించి న్యూ ఇయర్%-% క్లీన్ స్టార్ థీమ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. దీనిలో భాగంగానే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో ఎంపీడీవో ఎస్.ఎస్. శర్మ ఆధ్వర్యంలో 14 పంచాయతీల్లోనూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నవరం మేజర్ పంచాయతీలో సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా నేతృత్వంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ను నిర్వహించారు. తొలుత పంచాయతీ కార్యాలయంలోని దుమ్ము, ధూళిని స్వయంగా సర్పంచ్ కుమార్ రాజా, మండల ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, విద్యా, సంక్షేమ కార్యదర్శి అన్నపూర్ణ తదిరులు దులిపారు. కార్యాలయ ప్రాంగణంలో చీపుర్లతో తుడిచి పరిశుభ్రం చేసారు. అలాగే గ్రామంలోని వెలంపేట ఎన్టీఆర్ విగ్రహం వీధి రోడ్డులోని గ్రంధి బాపనయ్య వీధిలో రోడ్డు, దుకాణాల సముదాయాల ముందు కొంత మేరకు ఎంపీడీవో ఎస్.ఎస్. శర్మ, కార్యదర్శి చక్రవర్తి నేరుగా చీపుర్లతో తుడుస్తూ మిగతా సిబ్బందిని కూడా ప్రోత్సహించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మిగతా వారిని కూడా కార్యక్రమంలోకి నడిపించారు. ప్రత్యేకించి పారిశుద్ధ్య పనులనే ప్రధానంగా చేపట్టి నందున పనుల్లో పాల్గొన్న కొందరికి సరికొత్త గ్లవుజులను స్థానిక పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను



చక్రవర్తి చేయించారు. ప్రచార ఫ్లెక్సీలను ప్రదర్శించారు. గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. అలాగే కత్తిపూడి మేజర్ పంచాయతీలో కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు నేతృత్వంలో ఎంపీడీవో శర్మ పర్యవేక్షణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టారు. 216 జాతీయ రహదారి, శంఖవరం వెళ్ళే కూడలిలో పంచాయతీ, అంగన్వాడీ, ప్రభుత్వ ఆస్పత్రి శాఖల సిబ్బంది, డ్వాక్రా, మహిళా సమాఖ్య సభ్యులు , పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు కలిసి సంపూర్ణ పారిశుద్ధ్యంపై అవగాహన కలిగేలా మానవ హారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శంఖవరం మండల ప్రజా పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. కార్యనిర్వహక కార్యదర్శి వెన్నా ఈశ్వరుడు (శివ), రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్. కార్యనిర్వాహక కార్యదర్శి బద్ది రామకృష్ణ, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్, శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, శంఖవరం ఉపసర్పంచ్ చింతంనీడి కుమార్, నెల్లిపూడి తెలుగు దేశం పార్టీ క్లస్టర్ 7 ఇంచార్జి బద్ది వెంకటరమణ, స్థానిక మాజీ సర్పంచ్ చిట్టిమూరి విజయ్ కుమార్, కొంతంగి మాజీ సర్పంచ్ సర్నం గోవిందు, ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ వర్ధంతి: నివాళులర్పించిన నాయకులు

**- కామాడి మాతరాజు**



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అయిన నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా గాడిమొగ నాయకులు కామాడి మాతరాజు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు కు నివాళులర్పించారు. గాడి మొగ గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ సీఎం గా ప్రజలకు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారని, ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ఒక ప్రభంజనం అని అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా, తదితర సంస్కారాలను ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు తీసుకొచ్చారని అన్నారు. తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పాటుపడ్డ వ్యక్తి అని కొనియాడారు. మండలంలోని పలు ప్రాంతాలలో, మరియు గ్రామాలలో పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ కు నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కామాడి మాతరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఇతర కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాణిజ్య వ్యాపార పరిసరాల పరిశుభ్రత బాధ్యత వాళ్లదే..

- పాటించాని వారిపై చర్యలు తప్పవు...
- కమీషనర్ టివి రంగారావు...

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట టౌన్‌లో వ్యాపార, వాణిజ్య, హొటల్స్ తదితర అన్ని షాపుల్లో పరిశుభ్రత పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా వివిధ వార్డులలో, మెయిన్ రోడ్డుల్లో ఉదయం ఆయన పర్యటించారు. ఈ పర్యవేక్షణ సమయంలో స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న టీ స్టాల్ వద్ద టీ తాగిన గ్లాసులు రోడ్డు మీద చెల్లా చెదురుగా పడవేసి ఉండటాన్ని



గమనించారు. టీ స్టాల్ యజమానికి స్పాట్ ఫైన్ రూ.300/-లు జరిమానా విధించారు. కమీషనర్ టి.వి. రంగారావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో వారి వారి దుకాణాల వద్ద చెత్త చెదరాలను పారవేయకుండా పరిశుభ్రతను పాటించాలని కోరారు. తద్వారా షాప్ లు వద్ద పరిశుభ్రతగా ఉండడమే కాకుండా టౌన్ పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత పాటించని వ్యాపార దుకాణాలకు వ్యాపార లైసన్స్ లను రద్దు చేస్తామని హెచ్చరించారు.

# ఎన్.టి.ఆర్ వర్ధంతి

- టీడీపీ కోటి సభ్యత్వాల రికార్డు
- టిడిపి కార్యకర్తలు అభిమానులతో కలిసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగుళ్ల



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదవాడీ అభ్యున్నతికి, వారి కలల సహకారానికి నిరంతరం పోరాటం చేసిన ఒకే ఒక్క వ్యక్తి దివంగత నేత ఎన్టీఆర్ అని వారు పేదల పట్ల చేసిన సేవలు ఎప్పటికీ చరిత్రలో చిరస్థాయిలో ఉంటాయని ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండపేట టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక కరాచి సెంటర్ వద్ద ఉన్న ఎన్.టి.ఆర్ విగ్రహం వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అన్నారు.రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.పార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అన్నారు. మహిళలకు ఆస్థిలో హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కర ణలు తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాధం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలే మా దేవుళ్ళు, సమాజమే దేవాలయం ఇదే మా నినాదం

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నిదానంతో తెలుగుదేశం పార్టీను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగువాడి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ,పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు.పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛన్,మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇస్తూ వారిని దత్త పుత్రులుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు.ఐదేళ్ల వైసిపి పాలనతో రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్ళిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆర్థిక మూలాలు దెబ్బతిని నష్టపోయామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి,సంక్షేమంపై దృష్టి సారించి ముందుకు సాగిపోతున్నామన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తిని భవిష్యత్తులో కుడా కొన సాగిస్తూ,రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం,కూటమి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

**మానవత్వానికి ప్రతీక రక్తదానం**

**రక్తదానం చేద్దాం -నిండు ప్రాణాలను కాపాడదాం**

**మంత్రి వాసంశెట్టి సుభాష్**

మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఆకలి తీరుతుందని, రక్తదానం చేస్తే నిండు ప్రాణాలను కాపాడతామని అన్నారు. సేవాదక్షతకు మారుపేరుగా,పేదల పక్షపాతిగా స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు, ఆశయాలు ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.విశ్వ విఖ్యాత నట సార్వభౌముడుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, గొప్ప మానవతావాదిగా ఎన్టీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. సమాజంలో మానవ రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని, రక్తదానం చేయడం ఒకటే మార్గమని మంత్రి సుభాష్ అన్నారు.రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని స్వచ్ఛందంగా రక్తం దానం చేయాలన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రక్తనిధి ఏర్పాటు చేస్తామన్నారు. రక్తానికి కులం, మతం, వర్గం,ప్రాంతం వంటి బేధాలు ఉండవని, కేవలం ప్రాణం కాపాడడం మాత్రమే తెలుసు అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం,జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పామర్రు పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనదారులకు హెచ్చరిక

## హెల్మెట్ ధరించి ప్రయాణం చెయ్యాలి

**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వాహన దారులు అందరు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనీ పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదేశాలు జారిచేసారు.ఈ మేరకు పామర్రు సబ్ ఇన్ స్పెక్టర్ షేక్ జానీ బాషా ఈ రోజు పామర్రు



పోలీస్ స్టేషన్ పరిధిలో గల కె.గంగవరం మెయిన్ సెంటర్ నందు ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, త్వదార సురక్షితంగా వారి యొక్క గమ్యాన్ని చేరుకోవాలన్నారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన కలిగే ప్రయోజనాలు గురించి వాహనదారులకు వివరించారు.ప్రజలకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం పై అవగాహనా కల్పించారు.

# డాక్టర్ శ్రీరామ్ రెడ్డి అకాల మృతి

**- విషాదంలో గొల్లపాలెం ప్రజానీకం**



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్:** కాజులూరు మండలం గొల్లపాలెంకు చెందిన శ్రీరామ్ నరసింహం డాక్టర్ సత్తి శ్రీరామ్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. వివరాల ప్రకారం అరుణాచల గిరి ప్రదక్షణ చేస్తే మోక్షం లభిస్తుందని ఆయన భార్య గంగా దేవితో కలిసి మొక్కు తీర్చుకునేందుకు రెండు రోజుల క్రిందట అరుణాచలం వెళ్లారు. గురువారం తెల్లవారుజామున గిరి ప్రదక్షణ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి ఆయన ఆకస్మికంగా మృతి చెందినట్లు సమాచారం గొల్లపాలెం తెలియజేశారు. గిరి ప్రదక్షణ చేస్తే ఎక్కువ పుణ్యం వస్తుందని వెళ్తే ఆయన అందలేని లోకాలకు చేరారని, మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు బంధువులు రాజకీయ నేతలు జీర్ణించుకోలేకపోయారు. 16వ తేదీ మధ్యాహ్నం కొంతమంది స్నేహితులకు శ్రీరామ్‌రెడ్డి ఫోన్ చేసి అక్కడ చూడవలసిన ప్రదేశాల కోసం మిత్రులకు వివరించారని మిత్రులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఈ సంఘటన జరగటంతో గొల్లపాలెంలో ఎవరికి నమ్మశక్యం కాలేదు. వైసీపీ నేతలు గ్రూపుల్లో ఆయన శ్రద్ధాంజలి ఫోటోలు పెట్టడంతో గొల్లపాలెం పరిసర ప్రాంత ప్రజలకు ఆయనకు లేరని సమాచారం తెలిసింది. వైద్య వృత్తిలో ఉండటంతో అన్ని పార్టీల నేతలతో మంచి పరిచయాలు ఆయనకున్నాయి, అందరితో కలుపుగోలుగా ఉంటూ చిరునవ్వుతో పలకరించే వారింటూ ప్రతి ఒక్కరు కంటతడి పెట్టుకున్నారు. స్వగ్రామం రా మండలం వెదురుపాక అయినప్పటికీ గత 25 సంవత్సరాలుగా గొల్లపాలెంలో వైద్య సేవలు చేస్తున్నారు. శ్రీరామ్ రెడ్డి ఇక లేరనే వార్త ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. అన్నా పెద్ద తేడా లేకుండా శ్రీరామ్ రెడ్డికి మంచి సన్నిహిత సంబంధం ప్రజలతో ఉందని, మరణ వార్త విన్నవారు కన్నీటి పర్యంతమై, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కరప, కాజులూరు మండలాల్లో సుమారు 20 గ్రామాల ప్రజలకు చౌకగా వైద్య సేవలు అందిస్తూ పేదల డాక్టర్ గా గుర్తింపు పొందారు. ఫోన్లో కుటుంబ సభ్య లకు వైసిపి నాయకుడు రామచంద్రపురం నాయకులుప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



## రామచంద్రపురంలో మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించిన బొడ్డు వెంకటరమణ చౌదరి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: సీతానగరం మండలం రామచంద్రాపురం గ్రామంలో కూచిపూడి సుబ్రమణ్యం మాతృమూర్తి ఇటీవల కాలంలో మరణించడం తో వారి కుటుంబ సభ్యులను రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ & రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పరామర్శించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభతిని తెలియజేశారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న కోడే బత్తుల దుర్గారావును పరామర్శించారు. వారి వెంట టి.డి.పి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### గురుకులంలో
## 19న గరికిపాటి ప్రవచనం

**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమండ్రి శ్రీ సత్యసాయి గురుకులంలో ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటలకు మహా సహస్రావధాని, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు ప్రవచనం ఏర్పాటు చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత వసంతాల వేడుకల్లో మొట్టమొదటి కార్యక్రమంగా ఈ ప్రవచనం ఏర్పాటు చేసినట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థల తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రేమ - సేవ' అనే అంశంపై డాక్టర్ గరికిపాటి ఉపన్యసిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ఆయన చెప్పారు.



## చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును ఏటీఎంలా మార్చేసారు

- జల ప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేస్తున్న చంద్రబాబు
- పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదు
- ఏడు నెలలు అయినా టిడ్కో గృహాలు ఎందుకివ్వలేదు?
- దళితుల పథకాలు పునరుద్దరించలేదు
- కబుర్లు తప్ప చేతలు లేవు - మండిపడిన మాజీ ఎంపీ హర్షకుమార్
- కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిపై ఎన్నికల కమిషన్ కు స్వతంత్ర అభ్యర్థి జీ.వి సుందర్ ఫిర్యాదు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంతవరకు ఏమీ చేయలేక పోయారని మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ విమర్శించారు. రాజీవ్ గాంధీ కళాశాల సమావేశ మందిరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు కబుర్లు తప్ప చేతలు లేవని, ఇలాంటి విఫల ముఖ్యమంత్రి మరొకరు ఉండరని ధ్వజమెత్తారు.జలప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు నిర్వాకం వల్లే పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయిందని, రెండు డయాఫ్రమ్ వాల్స్ నిర్మిఃచాలని తాను గతంలోను చెప్పానని,కాని సరైన జాగ్రత్తలు తీసుకోకుండా మళ్ళీ అవే తప్పులు చేస్తూ లోపభూయిష్టంగా డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నారని విమర్శించారు. దీనివల్ల గోదావరి నదికి భారీ వరదలు వస్తే ఆకివీడు నుంచి కాకినాడ వరకు కొట్టుకు పోతాయని హెచ్చరించారు.ఈ ప్రాజెక్టు చంద్రబాబుకు ఏటిఎం లా మారిందని ఆరోపించారు. ఇప్పుడు రూ.80,112 కోట్లతో గోదావరి -పనకచర్ల ప్రాజెక్టు పేరుతో గోదావరి, కృష్ణా,పెన్నా అనుసంధానం మరో కొత్త దోపిడీకి తెర తీశారని హర్షకుమార్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతోంది, టిడ్కో గృహాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ రద్దు చేసిన దళితుల పథకాలు ఎందుకు తిరిగి అమలు చేయడం లేదని,ఇదేనా దళితులపై ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు.అంబేద్కర్ విదేశీ విద్య అని ఆ పేరు మార్పు చేశారు గాని,ఒక్క స్కాలర్ షిప్ ఇచ్చారా అని ప్రశ్నించారు. జి ఓ 77 పి.జి కాలేజీలవిద్యార్థులకు ఫీజు రద్దు చేశారు. మీరు పునరుద్దరించారా అని నిలదీశారు.ఎస్సి ఎస్టీ 2 ఎకరాలు ఇవ్వాలి జగన్ ఇవ్వలేదు, చంద్రబాబు ఇవ్వలేదని తెలిపారు.మెడికల్ కాలేజీలో ఎస్సి ఎస్టీ విద్యార్థుల సీట్ల విషయంలో గత జగన్ ప్రభుత్వం చేసినట్టే ఇప్పుడు కూడా సీట్లు కేటాయింపు లేదని విచారం వ్యక్తంచేశారు.అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి మాటల్లోనే తప్ప చేతల్లో లేదన్నారు. సంపద ఏమి సృష్టించలేదని, చంద్రబాబు అసలు నిజస్వరూపం తెలుసు కోవాలని, ఇతని వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందదని, ప్రజలు తిరగబడాలని హర్షకుమార్ కోరారు.



**కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు**
**- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి**
జి వి సుందర్ వెల్లడి
ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల ఫోన్ నెంబర్లను ను కూటమి అభ్యర్థి దొంగిలించారని ఈ అంశంపై ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తున్నట్లు స్వతంత్ర అభ్యర్థి జి.వి.సుందర్ శనివారం విలేకరులతో చెప్పారు.ఈ ఎన్నికలకు సంబంధించి తాను గ్రాడ్యుయేట్ ఓటర్ల నంబర్ లు ఇవ్వాలని రూ.550 చలాన కట్టి అడిగానని ,కానీ కాకినాడ ఎన్నికల అధికారులు వారి చిరునామాలు ఇచ్చారు కానీ ఫోన్ నెంబర్లు లేవని చెప్పినట్లు సందర్ తెలిపారు.కాని కూటమి అభ్యర్థి మాత్రం పట్టభద్రుల ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారని,ఈ ఫోన్ నెంబర్లు అతనికి ఎలా వచ్చాయి, దొంగిలించారా అని ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల అధికారికి రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నట్లు వివరించారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తి తెలుగువారి గుండెల్లో సజీవంగా ఉంటుంది

- **కోటిపల్లి బస్టాండ్ లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**
- **లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల..**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఆసందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దుబిడ్డ అన్న ఎన్టీఆర్ అని, అటు సినిమా రంగాన్ని ఇటు రాజకీయ రంగాన్ని ఏలిన యుగ పురుషుడని, ఆనాడు ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచించి చేసిన పథకాలే ఈరోజు ప్రతి పేదవాడికి శ్రీరామరక్షగా ఉన్నాయని అందుకే ఎన్టీఆర్ ఎప్పటికీ కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, తెలుగు జాతి యొక్క ఖ్యాతిని భారతదేశానికి తెలియజేసి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. ఒక సామాన్యుడు ఉన్నత స్థాయికి చేరుకుని విజయాలు సాధించగలడని అన్న ఎన్టీఆర్ నిరూపించారని, తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసానికి, ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ మారుపేరన్నారు. రాజకీయ పార్టీని ప్రారం భించి తొమ్మిది నెలల్లో అధికారం చేజిక్కిం చుకున్న ఘనత ఎన్టఆర్కు దక్కు తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడిన మహానేత ఎన్టీఆర్ ఎన్నటికీ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోతారని, రాజకీయంలోనే కాకుండా సినీరంగంలోనూ ఎన్టీఆర్ తన విలక్షణ నటనతో తనదైన ముద్ర వేసారని పౌరాణికం, జానపదం, కమర్షియల్ సిని మాల్లో ఆయన వెయ్యని వేషం లేదని తెలుగు జాతి ఉన్నంత వరకు అన్న ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో నిలిచిపోతారని గోరంట్ల అన్నారు. పేద రిక్షా కార్మికులకు నూతన వస్త్రాలు మరియు ఫ్రూట్స్ పంపిణీ చేసారు. అనంతరం హుకుంపేట గ్రామానికి చెందిన ప్రగల్లపాటి కల్పనకు 7లక్షల రూపాయలు, ఇటీవల కాలంలో బొమ్మూరు గ్రామంలో అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మంత్రి జగదీష్ కుటుంబానికి 2లక్షల రూపాయలు,16వ డివిజన్ బాలాజీ పేటకు చెందిన వాసుపల్లి జనార్దన్ రావుకు 2,61, 197/- రూపాయలు ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులను లబిధారులకు పంపిణీ చేశారు. అలానే వికలాంగుల కార్పొరేషన్ ద్వారా కంచిపాటి గోవింద్ ఏర్పాటు వీల్ చైర్, ట్రై సైకిళ్లను అర్హులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యర్రా వేణుగోపాల్ రాయుడు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలు గు బంటి రఘురాం, మార్ని వాసుదేవ్, మార్గాని సత్యనారాయణ, అన్నందేవుల చంటి, గంగిన హనుమంతరావు, కురుకూరి కిషోర్, శీలం గోవిందు, పల్లి సాయి, రొంపిచర్ల యాంటోని, నిమ్మలపూడి గోవిందు, దండమూడి ప్రసాద్, పిన్న మరెడ్డి ఈశ్వరుడు, ప్రత్తిపాటి రామా రావు చౌదరి, మట్ట శ్రీను, బొప్పన నానాజీ, నిమ్మలపూడి రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, బురా దుర్గాంజనేయులు, బొప్పన్ నాగే శ్వర రావు, యార్లగడ్డ శేఖర్, మానుపాటి తాతా రావు, కామిని భాస్కర్, భీమరశెట్టి రమేష్, వడ్డీ వరప్రసాద్, ఆళ్ళ ఆనందరావు, పల్ల రామ స్వామి, యనమదల రాజు తదితరులు పాల్గొన్నారు.





## హాల్‌టికెట్లో అడ్రస్ ఒకచోట పరీక్ష మరొక చోటా..?

**నవోదయ ప్రవేశపు పరీక్ష నిర్వహణపై విద్యార్థులు గందరగోళ పరిస్థితి.. అధికారుల నిర్లక్ష్యమే కారణం. - ఆదివాసి జేపీసీ ఆరోపణ.**





**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
నవోదయ ప్రవేశపు పరీక్ష హాల్ టికెట్లో అడ్రస్ ఒకచోట పరీక్ష మరొక చోటా..?పరీక్ష నిర్వహణపై విద్యార్థులు గందరగోళ పరిస్థితి.. అధికారుల నిర్లక్ష్యమే కారణం అని ఆదివాసి జేఏసీ ఆరోపణచేశారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లంశేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, వై.రామవరం మండల పరిధిలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల వద్ద శనివారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు (రిపోర్టింగ్ టైమ్ ఉదయం 10.30 గంటలకు) నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం అని స్పష్టంగా ఎగ్జామ్ హాల్ టికెట్ లో వ్రాసి ఉంది.హాల్ టికెట్ లో ఉన్న అడ్రస్ ఆధారంగా వివిధ మండలాల పరిధిలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉదయం ఎనిమిది గంటలకే ఎగ్జామ్ సెంటర్ కి చేరుకున్నారు. అయితే ఉదయం 11.00 గంటలకు నవోదయ ప్రవేశ పరీక్ష సెంటర్ ఇక్కడ కాదు.ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పి.ఎర్ర గొండలో అని సిబ్బంది తెలియజేయటంతో అక్కడ నుండి సుమారు ఐదు లేక ఆరు కిలమీటర్లు దూరంలో ఉన్న ఎగ్జామ్ సెంటర్ వెళ్ళటానికి రవాణా సౌకర్యం లేక పోవటంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు.నవోదయ ఎగ్జామ్ సెంటర్ గందరగోళానికి కారణం సంబంధిత అధికారులే కారణం అన్నారు.కావున భవిష్యత్ లో నవోదయ ఎగ్జామ్స్ కావచ్చు లేదా ఏకలవ్య ఎగ్జామ్స్ కావచ్చు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా పక్క ప్లాన్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పెన్షన్లను పొందేవారు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

- జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 ఆఖరు తేదీ
- ఇచ్చిన గడువులోని మాత్రమే పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది
- ఎన్ ఐ సి వెబ్సైట్ "జీవన్ ప్రామాణ్" లో ఆన్లైన్ లో సమర్పించే వెసులుబాటు ఉంది
- జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రభుత్వ ఉద్యోగము చేసి పదవీ విరమణ చేసి పింఛన్లు మంజూరు కాబడిన ఫించనుదార్లు మరియు కుటుంబ ఫించనుదార్లు ప్రతి సంవత్సరం సమర్పించవలసిన తమ తమ లైఫ్ సర్టిఫికేట్ (వార్షిక ధృవీకరణ ప్రమానపత్రం)ను జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 లోపు మాత్రమే విధిగా సమర్పించ వలెనని తూ.గో.జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా సదరు లైఫ్ సర్టిఫికెట్ నిర్ధారణ చేయవచ్చు అని డిటి వో సత్యనారాయణ పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికేట్ ను జీవన్ ప్రమాణ ద్వారా ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించే వెసులుబాటు అందుబాటు లో ఉందని, ఆధార్ సంఖ్య ఆధారంగా బయో మెట్రిక్ గు ర్తింపు రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఓ టీ పి తో కూడి లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలల్సి ఉంటుందన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి ట్రెజరీ కి వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. 2025 కి సంబంధించి లైఫ్ సర్టిఫికేట్ జనవరి 1 2025 తదుపరి మాత్రమే సమర్పించాలని, జనవరి 1, 2025 కి ముందుగా సమర్పించిన వాటిని పరిగణలోకి తీసుకోవడం జరగదన్నారు. ఈ విషయాన్నీ ప్రభుత్వ పెన్షన్ల దారులు గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక వేళ ముందుగా సమర్పించినప్పటికీ తిరిగి జనవరి 1 2025 తర్వాత మరోసారి ఫిబ్రవరి 28 లోగా విధిగా సమర్పించాలన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రభుత్వ ఫించనుదారులు అందరూ గమనించగలరని కోరి యున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్స్ లిజనవరి 2025 1వ తేదీ నుండి ఫిబ్రవరి 2025, 28 తేదీ వరకు మాత్రమే ఆన్లైన్ ద్వారా సిఎఫ్ఎమ్ఎస్ లో పెన్షన్ సొంత లాగిన్ ద్వారా లేదా "ఎన్ఐసి - జీవన్ ప్రామాణ్" ద్వారాలో సబ్మిట్ చేయా లన్నారు. ప్రతి పెన్షన్ దారుడు తప్పనిసరిగా ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని లేని యెడల, ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యనీ వారి పెన్షన్ల ను ఏప్రిల్ నుండి పెన్షన్ నిలుపుదల అవుతుందన్నారు ఈవిషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పదవీ విరమణ, ఫ్యామిలీ పెన్షన్లు పొందుతున్న పెన్షనర్లు ముఖ్యంగా గ్రహించాలి. పెన్షనర్ రాష్ట్రంలో ఏప్రాంతంలోనైనా ఉన్నప్పటికీ తనకు దగ్గర్లో నున్న సబ్ ట్రెజరీ ఆఫీసులో జనవరి ఒకటో తేదీ తదుపరి లైఫ్ సర్టిఫికెట్ నేరుగా సమర్పించే చేసే వెసులుబాటు ఉన్నది. తను పెన్షన్ తీసుకొనే సబ్-ట్రెజరీ ఆఫీసుకే వచ్చి లైఫ్ సర్టిఫికెట్ అందచేయాలనే నియమం లేదని గ్రహించాలన్నారు. అలాగే పెన్షనర్ కు ఆండ్రాయిడ్ ఫోన్ గాని ఉన్న ఎడల దానిలో ఎన్ ఐ సి జీవన్ ప్రమాణ యాప్ అలాగే ఆధార్ ఫేస్ రికగ్నైజర్ యాప్ లను ఇన్స్టాల్ చేసుకుని ఇంటి వద్దనే లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయవచ్చునని తెలిపారు.

## దళితులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు
- న్యూ అంబేద్కర్ కాలనీలో ముగ్గుల పోటీలతో అక్క చెల్లెమ్మలకు ప్రోత్సాహకాలు

**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దళితులకు ఏ కష్టం వచ్చినా వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని, స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీల నిర్వహణకు 25,000 వేల రూపాయల నగదును కంబాల శ్రీనివాసరావు నిర్వాహకులకు అందజేశారు. సర్వమత సామరస్యం ప్రతిబింబించేలా హిందూ, క్రిస్టియన్, ముస్లిం అన్ని వర్గాలకు చెందిన 48 మంది ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవత్వం అనేది రాజకీయ పార్టీలు, కుల మతాలకన్నా ఎంతో గొప్పదన్నారు. భగవంతుడు అంటే మతం కాదని, జీవన విధానం అన్నారు. కొంతమంది దుర్మార్గులు మన మధ్య మతం అనే చిచ్చుపెట్టి విడదీయాలని చూస్తున్నారని, నేను మానవత్వానికే మొదటి ప్రాధాన్యం ఇస్తాన్నన్నారు. దళితులకు ఏ సాయం కావాలన్న లేదనకుండా చేస్తున్నానన్నారు. దళితులకు కష్టమొస్తే ఆదుకునే వ్యక్తిగా కంబాల శ్రీనివాసరావు ఎప్పుడు మీకు తోడుగా ఉంటారన్నారు. మానవత్వమే ముఖ్యమని నమ్మి ఈ రోజు చాలామంది యువత, తనతో పాటు కలిసి భారతీయ జనతా పార్టీలోకి రావడం జరిగిందన్నారు. మనిషి మంచోడైతే చాలు పార్టీ ఏమైనా గానీ అతని కూడా నడవొచ్చు అనే గొప్ప భావనను గోకవరం గ్రామం నుంచి తాను తీసుకువచ్చానన్నారు. భవిష్యత్తులో దళితులకు ఏ ఆపద వచ్చిన కంబాల శ్రీనివాసరావు అనే వ్యక్తి తమకు అండగా ఉన్నాడనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మన సాంప్రదాయాలు సంస్కృతులను మర్చిపోకుండా పరిరక్షించు కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ, దళిత నాయకులు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని కంబాల శ్రీనివాసరావుకి తెలపగా మీకు నేనున్నాను కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించాలని, దళితవాడలోని అన్ని కాలనీల్లో కూడా ముగ్గుల పోటీలు నిర్వహించి ,ప్రతి మహిళల్లో కూడా ఆనందం వెల్లువిరవాలని దానికి ఏం కావలసిన నేను చేయడానికి సిద్ధంగా ఉన్నానని భరోసా కల్పించారన్నారు. దళితులంటే ఆయనకు ఎంతో అభిమానమని, దళితులకు ఏ కష్టం, బాధ వచ్చినా తన సొంత కుటుంబంగా భావించి వారి కష్టాన్ని తీరుస్తున్నారన్నారు. ఏ అధికారం, హోదా లేకపోయినా ప్రతినెల నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసి వారి ఆకలి తీరుస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి కంబాల శ్రీనివాసరావు మాత్రమేనని కొనియాడారు. అనంతరం యువకులు, మాట్లాడుతూ మా కాలనీలో ముగ్గులు పోటీలు నిర్వహించుకుంటున్నామని కంబాల శ్రీనివాసరావుకి తెలపగా తక్షణమే స్పందించిన ఆయన పోటీలు ఘనంగా నిర్వహించుకోమని, ఇందుకు గాను 25,000 వేల రూపాయలను నగదు ఇవ్వడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే సహాయం చేసే గొప్పగుణం ఒక కంబాల శ్రీనివాసరావుకి మాత్రమే ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత బల్ల స్వప్నకి 5,000 వేలు, రెండవ విజేత మందపాటి స్నేహకు 3000 వేలు, మూడోవ విజేత లింగాల మేఘనకు 2000 వేలు, నాలుగోవ విజేత గాలి ప్రమీల 1000 రూపాయలు నగదు మరో కొంతమంది విజేతలకు బహుమతులను కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, ఉంగరాల ఆది విష్ణు, బత్తుల నానాజీ, మంగరాజు, పద్దరాజు, మందపాటి సతీష్, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## చిరస్మరణీయుడు ఎన్టీఆర్: బత్తుల

**- తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటినవ్యక్తి ఎన్టీఆర్- బొడ్డు**





**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ విశ్వవిఖ్యాత స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు సందర్భంగా పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మీ దంపతులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజానగరం మండలంలో తెదేపా రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, పలువురు తెదేపా నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా వెలిగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలలో రాజకీయ చైతన్య కల్పించి, మహిళలకు ఆస్తి హక్కు, కిలో రెండు రూపాయల బియ్యం పథకం, జనతా వస్త్రాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కు దక్కు తుందన్నారు.ఈ కార్యక్రమంలో బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గోకుల రామంలో ఘనంగా రామయ్య రాపత్తు సేవ




**- కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ , సర్పంచ్**

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పురుషోత్తపట్నం గోకుల రామంలో పట్టణ ప్రముఖులు హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే రాపత్తు సేవ ఉత్సవం శనివారం ఆలయ అధికారులు , వైదిక సిబ్బందిచే ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ అతిథులుగా పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి పూజ కార్యక్రమాల అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భరతనాట్యం, కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలను భక్తులతో పాటు కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు , భక్తులు పాల్గొన్నారు.

# రోడ్ ప్రమాదంలో మరణించిన మంత్రి జగదీష్ కు 2లక్షల రూపాయలు చెక్ అందజేత



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో బొమ్మూరు టిడిపి యువ నాయకుడు మంత్రి జగదీష్ ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించడం జరిగింది. గతంలో జగదీష్ కు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడం వలన రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరికి తెలియజేయగా వారు చంద్రబాబు,మంత్రి లోకేష్ తో మాట్లాడి శనివారం ఉదయం వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయలు చెక్ ఇవ్వడం జరిగింది.


విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

మన్యం జిల్లా ఎడిషన్

ఆదివారం/19/జనవరి/2025

www.viswamvoice.com






## కోతులు గుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో

# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసిన వైద్య సిబ్బంది




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం, కోతులు గుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న ముళ్ల పొదలను ఈ సందర్భంగా తొలగించడం తోపాటు ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోతులగుట్ట ఆసుపత్రి వైద్యాధికారి సి తేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆసుపత్రి సిబ్బంది ప్రతి శనివారం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా సిబ్బంది చూడాలన్నారు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు కూడా ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆయన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ బి బొ జ్జి, వైద్య సిబ్బంది, పలీనా, నరసమ్మ, సుజాత కే రమేష్, శ్రీనివాస్ రెడ్డి తేజ, సుబ్బారావు, రాజు, నాసుపల్లి వెంకన్న, సతీష్, తులసి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఆర్చరీ క్రీడలను

# ప్రారంభించిన జమాల్ ఖాన్




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

మండల కేంద్రంలో శనివారం జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, ఆర్చరీ క్రీడలను జమాల్ ఖాన్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలని ఆరోగ్య విషయంలో కూడా శ్రద్ధ వహిస్తూ దురలవాట్లకు దురు వ్యసనాలకు కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని మితిమీరిన అలవాట్లు ఆరోగ్యానికి కీడు చేస్తాయని క్రమశిక్షణతో వ్యాయామం చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఆరోగ్యంతో పాటు సమాజంలో గౌరవ ప్రతిష్టలను కాపాడుకునే దిశగా యువత నడవాలన్నారు. దేశానికి వెన్నుముకగా యువత ఉండాలని భావితరాలు నేటి యువతపైనే ఆధారపడ్డాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, షాజహాన్, విక్కీ, పి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ సంస్కరణలతో

# చింతూరు మండలం ఏర్పడింది

**-ఎన్టీఆర్ వర్ధంతి సభ లో టీడీపీఅధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

తెలుగుదేశం వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 29వ వర్ధంతి సందర్భంగా చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యం లో చింతూరు టీడీపీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం కు పూలదండ వేసి ఘన నివాళులు అర్పించడం జరగింది. వర్ధంతి సభ లో ఇల్లా చిన్నారెడ్డి మాటలడుతూ పార్టీ స్థాపించి 9 నెలలో పార్టీ నీ అధికారం లోకి తీసుకొని వచ్చిన చరిత్ర ఎన్టీఆర్ ది అని,చలన చిత్ర చరిత్రలో తనదైన ముద్రను వేశారు అని, అలాగే మండల వ్యవస్థ తీసుకొని రావడం తో చింతూరు మండలం ఏర్పండిదాని కీలో బియ్యం 2 రూపాయలు కే ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుంది అని, వృద్దులకు పింఛన్, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు,లాంటి ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు అద్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.మాజీ అధ్యక్షుడు ఓబుల్నేని రామారావు కొబ్బరి కాయ కొట్టి నివాళి ఎన్టీఆర్ కు అర్పించారు.

ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మధు సూదన్ రావు, సయ్యద్ ఆసీఫ్, తుర్రం ముత్తయ్య, అణిగి చంద్రయ్య,శీలం తమ్మయ్య, నరసింహారావు శ్రీమూర్తి రెడ్డి, చిట్టి బాబు, సన్యాసిరావు, బాలకృష్ణ, ప్రశంగి ఆకొజు నూకచరి ,దులయ్య,ముత్యాల శ్రీరాం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ దివాస్‌ను విజయవంతం చేయాలి

## స్వచ్ఛభారత్ కలను సాకారం చేసుకుందాం

## టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముహ్వా పిలుపు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛభారత్ దివాస్‌ను విజయవంతం చేయాలని, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ కలను సాకారం చేసుకుందామని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముహ్వా శ్రీను పేర్కొన్నారు. ఎటపాక మండల కేంద్రంలో శనివారం జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముహ్వా శ్రీను పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్‌ను విజయవంతం చేయాలని అన్నారు. స్వచ్ఛతా హీ సేవలపై ర్యాలీ నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా శుభ్రం చేయాలన్నారు. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కారం సుబ్బారావు, ఎంపిడిఓ ప్రేమ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, అనుగోజు మురళి, రాంబాబు, విఆర్వో రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

# నిర్వహించిన ఐటీడీఏ పీఓ..

## కార్యక్రమానికి అనూహ్య స్పందన



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

చింతూరులో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛా దివాస్ కు అనూహ్య స్పందన లభించింది. చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. చింతూరు ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించి, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ లో పేరుకొనిపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు, గడ్డి, పిచ్చి మొక్కలు, శుభ్రపరిచారు. బస్టాండ్ పరిసరాలు అధ్వన్నంగా ఉండటంతో ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్ తో పాటు, యం పి డి ఓ చైతన్య, ఉప వైద్యధికారి డా :పుల్లయ్య, వివిధ శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి సిబ్బంది, ఇ ఓ ఆర్ డి మోహన్, స్థానికులు పాల్గొని చెత్తను తొలగించారు. ఉత్తమ్ సేవలు కనబర్చిన వారికి పి ఓ బహుమతులు ప్రకటించారు. బస్టాండ్ పరిసరాల్లో మద్యం త్రాగితే వారిపై కఠిన చరియలు తీసుకోవాలని యం పి డి ఓ ను పి ఓ ఆదేసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నట్టు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివాస్ పాటించాలని పి ఓ అందరికి సూచించారు.

## విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు

# నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి.



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం, కూనవరం గ్రామంలో నందమూరి తారక రామారావు గారి వర్ధంతి మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు గారి ఆధ్వర్యంలో జరిగింది ఈ వర్ధంతికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆయుర్వేది వైద్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ జామల్ ఖన్ గారు పాల్గొని మహనీయునికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో పళ్ళు బ్రెడ్స్ పంచి పెట్టడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు, ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమాజమే దేవాలయం– ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు మాజీ ఎంపీపీ ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి, మాజీ సర్పంచి కట్టం సునీత, మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్చంద్,చలికాని ఉమా మహేశ్వర రావు,కోఆప్షన్ సభ్యులు ఎస్కె షరీఫ్, మండల కోఆర్డినేటర్ ఎస్.కె రసూల్ రాజారావు, గడ్డిపాటి ప్రసాదు,నోముల సత్యనారాయణ, గడేసుల రంజిత్, చదలవాడ ప్రతాప్, చదలవాడ శివ, మోసం రాము, దాసరి నాగేశ్వరరావు,బండారు శివయ్య, లంబు వాసు, కరక సర్వేశ్వరరావు,జగిని విజయ్, సీతారామయ్య, బోడా వెంకటేశ్వర్లు, కారం రత్తయ్య, ఎడ్ల వెంకటేశ్వర్లు, ఎడ్ల రాంబాబు, పుట్టి ముత్యం, వార్డ్ నెంబర్స్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## పురుషోత్తపట్నం పంచాయతీలో

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**- పాల్గొన్న సర్పంచ్ బుద్ధా, ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి**




**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో శనివారం గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పురు షోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ పాల్గొని అధికారులతో కలిసి ముందుగా స్వచ్ఛ దివాస్ గురించి ప్రతిజ్ఞ చేసి , అనంతరం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుంచి గొళ్ళగట్ట రోడ్ లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను, ముళ్ళ పొదలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లా డుతూ ప్రతి ఒక్క వ్యక్తి పరిశుభ్రత, పరిసరాల మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా దానిలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత – ఒకరి ఆరోగ్యానికే భద్రత , పరిసరాల పరిశుభ్రత– ప్రజలందరికీ భద్రత , చెత్త నుండి సంపద–చేద్దాం రండి ముందర.! చీపురు పట్టు చెత్తను నెట్టు–అదే ప్రగతికి తొలి మెట్టు , పర్యావరణాన్ని పరిరక్షించండి–భావితరాలను సంరక్షించండి! మనలో మార్పు తెచ్చుకుందాం–మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా నడిపిద్దాం! అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూసం నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, హెల్త్, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# నిత్యఅన్నదానం నాలుగు ఏళ్లు పూర్తి

- నిరాదరణకు గురైన వృద్ధులు, దివ్యాంగులు, నిరాశ్రయులకు సేవ చేయటం మా అదృష్టం
- మాకు సహకరించిన దాతలకు ధన్యవాదములు
- మీ సహకారంతో మరిన్ని సేవలు చేయటానికి సిద్ధంగా ఉన్నాం
- వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసిన పోసికుమార్,సత్య దంపతులు..



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:**

స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ధవళేశ్వరం గ్రామంలో నిత్య అన్నదానం కార్యక్రమం 2021 సంవత్సరంలో ప్రారంభించామని నేటికీ నాలుగు సంవత్సరంలో పూర్తిచేసుకుందని. స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసి కుమార్ సత్య దంపతులు తెలిపారు. అలాగే దాతలు జి.జయ కుమార్,జి జయప్రద,గార్ల మనవడు,జి నాగార్జున,జి శ్రావ్యా విరి తనయుడు అర్చిస్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి.కేక్ కట్ చేసి వృద్ధులకు దివ్యాంగులకు పోసి కుమార్ సత్య దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పోసికుమార్ మాట్లాడుతూ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ నాలుగు సంవ త్సరంలో పూర్తి చేసుకోవటం ఎంతో సంతోషంగా ఉందని. దీనికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములుఅని.సమాజంలో నిరాదరణకు లోనవుతున్న వృద్ధులకు,దివ్యాంగులకు నిరాశ్ర యులకు సేవ చేయటం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కె.వి.ఆర్ సాగర్, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పట్టుదలే తెదేపా విజయానికి తారకమంత్రం




- సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమం ఖాయం
- కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టింది ఎన్టీఆర్
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో నాయకులు ముహ్వా శ్రీనివాస్

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** తలపెట్టిన పనిని పూర్తి చేయడంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న నందమూరి తారకరామారావు పట్టుదల, స్ఫూర్తి తెదేపా పార్టీ విజయానికి తారక మంత్రంలా పని చేసిందని , దాన్ని పాటించడమే యుగపురుషుడికి అందరూ ఇచ్చే ఘననివాళి అని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముహ్వా శ్రీనివాస్ కొనియాడారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఎటపాక మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే పురుషోత్త పట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ముహ్వా మాట్లా డుతూ ఎన్టీఆర్ భౌతికంగా ప్రజలకు దూరమై 29 ఏళ్ళు అయ్యిందని, అయినా జన హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియా డారు. తెలుగు జాతి వారికి తెలుగు వారుగా గుర్తిం పు లేక మద్రాసీలుగా ముద్రపడినప్పుడు ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేశారని, తెలుగు జాతి యశస్సును దశదిశలా చాటారని ఉద్ఘాటించారు. సినీ రంగంలో పౌరాణిక పాత్రలకు ఆయన జీవం పోశారని, ఒకప్రక్క శ్రీకృష్ణుడు, రాముడుగా, మరోవైపు సాంఘిక చిత్ర కథా నాయకుడుగా, ప్రజల మనస్సులపై ప్రగాఢ ముద్రవేశారని, దుర్యోధనుడు, రావణుడు లాంటి ప్రతినాయక పాత్రలకు ఔన్నత్యం చేకూర్చి మెప్పించారన్నారు. కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదలకు కడుపునిండా అన్నం తినే అవకాశం కల్పించారని, నిరుపేదలకు తొలిసారిగా దేశంలో పక్కా ఇళ్లు నిర్మించి అందజేసింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ పుట్టి రమేష్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ గోడేటి రవికుమార్, పురుషోత్త పట్నం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చేకూరి వెంకట రమేష్, రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జగిరి రవితేజ, అనుగోజు మురళి, దాడి ప్రవీణ్, గోసుల వీర్రాజు, పసుపులేటి రాంబాబు, ముహ్వ రాము, ముహ్వ సందీప్, పెద్దినేని వెంకటేశ్వర్లు, ఊకె.ముత్తయ్య, పుట్టి వాసుదేవరాయలు, గార్లపాటి శ్రీనివాసరావు, గార్లపాటి రామారావు, రాయపాటి రాధ, పుట్టి శ్రీను, దుద్దుకూరి శ్రీనివాసరావు, నూతలపాటి నాగేశ్వరావు, విజ్జగిరి దుర్గాప్రసాద్, సింగిరెడ్డి వెంకటరెడ్డి, సిలివేరు శ్రీకాంత్, పేరం రమేష్, పేరం వెంకన్న, సత్యనారాయణ, రమేష్, సామ్య, శంకర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్

**- తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి**

**- టిడిపి జిల్లా సీనియర్ నాయకులు పాటి చలపతిరావు**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పేర్కొన్నారు. ఎటపాక మండల కేంద్రంలో శనివారం సీనియర్ నాయకులు పాటి చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని , తెలుగు జాతి ఉన్నంత వరకూ ప్రతి తెలుగోడి మదిలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన వ్యక్తి కాదు ఒక వ్యవస్థ అని రాజకీయాల్లో, సంక్షేమ పథకాల్లో పెనుమార్పులు తెచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశం మొత్తానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతిని రాష్ట్రం మొత్తం పవిత్రమైన పండుగలా జరుపుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నటుడిగా, రాజకీయ నాయకుడిగా, సంక్షేమ పథకాల ప్రదాతగా దేశం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దుద్దుకూరి వెంకయ్య, దుద్దుకూరి ముత్తయ్య, బండారుపల్లి హరినాథ్ బాబు, సగుర్తి శంకర్, సరిహద్దు వెంకన్న, టిడిపి జిల్లా నాయకులు పాటి సంపత్, పాలడుగుల నవీన్, దుద్దుకూరి రాము, పోటు వెంకన్న, సత్తెనపు సత్యనారాయణ, ఇలసాగరపు నరేష్, చిక్కాల సత్యనారాయణ, మాదినేని వెంకట్రావు, ఎల్లంకి కిట్టయ్య , దువ్వాకుల శివ, దువ్వాకుల సాయి , తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



# హాలీవుడ్ రేంజ్‌లో ఎన్టీఆర్ క్రేజ్

జూనియర్ ఎన్టీఆర్ తన అద్భుతమైన నటనతో స్టైల్‌తో దేశవ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందు తున్నాడు. 'ఆర్ఆర్ఆర్' సినిమా విడుదల తర్వాత ఎన్టీఆర్‌కు ఉన్న క్రేజ్ మరింతగా పెరిగింది. ముఖ్యంగా ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్‌లు, రామ్ చరణ్‌తో కలిసిన సన్నివేశాలు, యాక్షన్ బ్లాక్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాయి. ఈ సీన్స్ ఎన్టీఆర్‌కు హాలీవుడ్ రేంజ్ లో క్రేజ్ తీసుకు వచ్చాయని మరోసారి క్లారిటీ వచ్చేసింది. హాలీవుడ్ లో టాప్ డైరెక్టర్లో ఒకరైన మరో దర్శకుడు ఎన్టీఆర్ తో వర్క్ చేయాలని ఉన్నట్లు తన కోరికను ఓపెన్ గా చెప్పేశాడు. ఆర్ఆర్ఆర్ సినిమా వల్ల ఎన్టీఆర్ పాన్ వరల్డ్ స్టార్‌గా ఎదిగారు. రాజమౌళి తెరకెక్కించిన ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విజయవంతమయ్యింది. ముఖ్యంగా హాలీవుడ్ సినీ ప్రపంచంలో కూడా ఈ సినిమా ప్రభావం విస్తరించింది. ఏకంగా ఎన్టీఆర్‌ని 'టైగర్' అనే పేరు పెట్టి పొగిడిన ప్రఖ్యాత సినీ తారలు, దర్శకులు, నిర్మాతలు ఉన్నారు. ముఖ్యంగా యాక్షన్ సీన్స్‌లో తారక్ ప్రదర్శనకు ఎమోషనల్ కంటెంట్‌లో ఉన్న ఇంపాక్ట్‌కు దాసోహమయ్యారు. ఇప్పుడు హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ గన్ కూడా ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇది తెలుగు సినీ ప్రపంచానికి గర్వకారణంగా నిలిచింది. జేమ్స్ గన్ మాట్లాడుతూ, "నాకు ఎన్టీఆర్‌తో సినిమా చేయాలని చాలా ఆసక్తిగా ఉంది. 'ఆర్ఆర్ఆర్' లోని యాక్షన్ సీన్స్, ఎన్టీఆర్ నటన నా దృష్టిని విశేషంగా ఆకర్షించాయి. జంతువులతో దుకే సీన్ అద్భుతంగా ఉంది. అందులో అతను అద్భుతంగా కనిపించాడు. ఒక గొప్ప ప్రాజెక్టులో ఆయనతో పని చేయాలని కోరు కుంటున్నాను," అని జేమ్స్ చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జేమ్స్ గన్ గతంలో 'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ,' 'ది స్యూసైడ్ స్క్వాడ్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించారు.

ప్రస్తుతం ఆయన 'సూపర్ మ్యాన్' అనే సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇక హాలీవుడ్ లో తనదైన ముద్రవేసిన ఆయన ఎన్టీఆర్ తో పని చేయాలని వ్యక్తపరచడం తెలుగులో హిట్ హీరోల స్థాయిని అంతర్జాతీయంగా మరింత పెంచినట్టే. ఈ మధ్య కాలంలో హాలీవుడ్ నుండి వచ్చే ప్రతి ప్రశంస ఎన్టీఆర్ స్థాయిని మరింతగా పెంచుతోంది. టాలీవుడ్ హీరోలు పాన్ ఇండియా మాత్రమే కాకుండా పాన్ వరల్డ్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. 'ఆర్ఆర్ఆర్' వంటి సినిమాల ద్వారా వచ్చిన ఈ క్రేజ్‌ను గౌరవిస్తూ, నేటి తరం దర్శకులు, నిర్మాతలు మరిన్ని గ్లోబల్ ప్రాజెక్టుల కోసం ప్రయత్నిస్తుండటం గొప్ప విషయమే. ఎన్టీఆర్ క్రేజ్ హాలీవుడ్ లో పెరుగుతుండటంతో, అతని భవిష్యత్ ప్రాజెక్టులు కూడా అంతర్జాతీయ స్థాయిలో భారీ అంచనాలు పొందుతాయని చెప్పవచ్చు.

# ఎడిన్ రోజ్‌కు ప్రశంసలు



ఎడిన్ రోజ్ సినిమా ఇండస్ట్రీలో చెప్పుకోదగ్గ హీరోయిన్లలో ఒకరు. ఈ నటి గ్లామర్ రంగంలో అద్భుతంగా రాణిస్తోంది. ఆమె మొదట రావణాసుర చిత్రంలో కనిపించింది. ఆలస్యంగా తమిళంలో కొన్ని ఆసక్తికరమైన సినిమాలు చేసింది. ఆమె తెలుగు మాట్లాడే అమ్మాయి కానప్పటికీ, ఈ నటికి మొదట తెలుగు చిత్ర పరిశ్రమలో అవకాశాలు వచ్చాయి. ఎడిన్ రోజ్ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే తమిళ చిత్రం ఎల్ఐకె కూడా చేసారు. వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్‌గా చేరిన నటి నవంబర్ 2023 లో "బిగ్ బాస్ 18" చేసింది. ఆమె నటనకు అందరి నుండి భారీ ప్రశంసలు లభించాయి. ఎడిన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు మరియు ఆమె ఇటీవల ఆసక్తికర మైన ఫోటోలను షేర్ చేసింది. తాజా ఫోటోలలో, నటి వన్ పీస్ డ్రెస్‌లో అందంగా కనిపించింది. వదులైన జుట్టుతో, ఆమె అద్భుతమైన దుస్తులలో కనిపిస్తుంది. "మీకు కూడా అవకాశం వస్తే?" నటి రాసింది. అభిమాని ఒకరు, "నాకు అవకాశం ఉంటే నేను మీకు విందు తీసుకెళ్తాను" అని రాశాడు. నటి తన తదుపరి చిత్రాన్ని ఇంకా ధృవీ కరించలేదు.

# ఊర్వశి స్వయం మర్ధనం దేని కోసం?



కొందరికి సొంత డబ్బా (స్వయం మర్దనం) కొట్టుకోనిదే నిదురే పట్టదు. ఫలానా హిట్టులో నేను భాగం అని చెప్పుకోవడానికి కూడా సొంత డబ్బా అవసరమా? కానీ ఇక్కడ వ్యవహారం చూస్తుంటే, అవును.. నేను కూడా ఈ బ్లాక్ బస్టర్ లో ఉన్నాను అని గుర్తు చేసేం దుకు ఊర్వశి రౌతేలా ఎలా తాపత్రాయపడుతోందో చూశారా? చక్కనమ్మ చేసింది ఒక్క ఐటమ్ నంబరే కానీ, డాకు మహారాజ్ కి అన్నీ నేనే! అన్న చందంగా మాట్లాడింది. అంతేకాదు.. అసందర్భంగా సైఫ్ ఖాన్ పై కత్తి దాడి గురించి ఏఎన్.ఐ ప్రతినిధి ప్రశ్నిస్తుంటే, ఊర్వశి దాని గురించి సమాధానం క్లుప్తంగా ఒక లైన్ తోనే దాటవేసి.. డాకు మహారాజ్ హిట్టయిందని చెబుతూ.. తనకు మమ్మీ డాడీ ఇచ్చిన ఖరీదైన కానుకలను మీడియా ప్రతినిధికి చూపిస్తోంది. నిజానికి ఇది అసందర్భ ప్రవర్తనలా అనిపిస్తుంది. అసలు సైఫ్ పై దాడి ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వకుండానే తన సక్సెస్ గురించి గొప్పలు పోతూ.. తనకు మమ్మీ డాడీ గిఫ్టులిచ్చారని, అది కూడా డాకు మహారాజ్ సక్సెస్ ఇచ్చిన మజా అంటూ ఊర్వశి పేర్కొంది. ఈ వ్యవహారమంతా వీక్షిస్తున్న ఆడియెన్ మాత్రం ఊర్వశికి నిజంగానే మతిపోయిందా? రాక రాక చాలా కాలానికి సక్సెస్ రావడంతో ఇలా దీనిని ప్రచారం కోసం ఉపయోగించుకోవాలని తాపత్రాయపడుతోందా? అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# 'పాతాళ్ లోక్' సీజన్-2 ఎలా ఉందంటే..?



కరోనా లాక్‌డౌన్ టైంలో తెలుగు ప్రేక్షకులకు అసలైన క్రైమ్ థ్రిల్లర్ మజాని పరిచయం చేసిన ఓటీటీ కంటెంట్‌లో "పాతాళ్ లోక్" వెబ్ సిరీస్ ఒకటి. 2020లో అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సిరీస్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అలాంటి సూపర్ హిట్ సిరీస్‌కు సీక్వెల్‌గా నాలుగేళ్ళ తర్వాత రెండో సీజన్‌ను రూపొందించారు. ట్రైలర్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన 'పాతాళ్ లోక్ 2' జనవరి 17 నుంచి ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. తొలి భాగాన్ని మించి సీజన్-2 ను తీర్చిదిద్దినట్లుగా సోషల్ మీడియాలో టాక్‌ని బట్టి అర్థమవుతోంది. 'పాతాళ్ లోక్' సీజన్ 2 లో ఢిల్లీ పోలీసాఫీసర్ హాథీరామ్ చౌదరి (జయదీప్ అహ్లావత్) ఒక హై ప్రొఫైల్ కేసు ఇన్వెస్టిగేషన్ కోసం నాగాలాండ్‌కు వెళ్తాడు. ఈసారి అతను నాగాలాండ్ డెమోక్రటిక్ ఫోరమ్ వ్యవస్థాపకుడు థామ్ హత్యను ఛేదించే పనిలో పడ్డాడు. సొసైటీలో పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు తమ ఉనికి కోసం వేసే ఎత్తుల్లో సామాన్యులు ఎలా బలిపశువులుగా మారుతారనేది చూపించారు.

# ఎన్ టి ఆర్ 29వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలో రహదారి పక్కనే ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అని ఎన్.టి.ఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,వలవల రాజా,మద్దాల కొండలరావు,మట్టాడి వెంకటరమణ,సాంబేలపు బాలయోగి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో టిడిపి వ్యవస్థాప కుడు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రుడా చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్ (రాజు), వలవల రాజా,చెరుకూరి వీరబాబు, గారపాటి వెంక ట్రావు, వేములపల్లి శ్రీనివాసరావు, వేములపల్లి గంగరాజు, మంద వెంకటే శ్వరరావు, యలమాటి వెంకటరమణ, జనసేన నాయకులు కారిచర్ల విజయశంకర్ మండల జనసేన,జనసేన వీర మహిళ కంది కట్ల అరుణ,జనసేన నాయకులు ఉందుర్తి ఇస్సాకు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 10 మందికి రూ.7,94,627/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూ రు అయ్యాయి.చెక్కులను శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. మండపేట కి చెందిన బొడ్డపాటి మంగరాజు కు రూ.24,000/-లు, షేక్ ఇస్మాయిల్ కు రూ.40,030/-లు, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన కంచర్ల చంద్రశేఖర్ కు రూ.2,65,110/-లు, మన్యం చిట్టెమ్మ కు రూ.20,675/-లు, అర్తమూరు గ్రామానికి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కి రూ.30,000/-లు, కూర్మాపురం గ్రామానికి చెందిన గుణ్ణం నెహాంత్ కు రూ.1,09,253/-లు, చెల్లూరు గ్రామానికి చెందిన ఇళ్ళ దుర్గామహేష్ కు రూ.1,38,760/-లు, వెదురుపాక గ్రామానికి చెందిన గుబ్బల హేమప్రియ కి రూ.26,216/-లు, మాచవరం గ్రామానికి చెందిన వెలగల సోమిరెడ్డి కి రూ.1,20,583/-లు, అద్దంకివారిలంక గ్రామానికి చెందిన కర్రి వీరేంద్ర కు రూ.20,000/-లు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, గుణ్ణం పనసయ్య, సత్తి శ్రీనివాసరెడ్డి, రాయుడు సురేష్, మేడపాటి రవీంద్రరెడ్డి, తిపర్తి శ్రీరమేష్, రిమ్మలపూడి సత్యనారాయణ, జొన్నపల్లి సూర్యారావు, ఈదిపల్లి మంగరాజు, చుండ్రు రాజు, మోరంపూడి రాజ్ కుమార్, తాతపూడి విన్నుబాబు, దేవు శ్రీను, సత్తి సత్యనారాయణ, తానంకి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెవెన్యూ అధికారిగా బిఎల్ఎన్.రాజకుమారి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మూడవ జిల్లా రెవెన్యూ అధికారిగా బి ఎల్ ఎన్ రాజకుమారి శనివారం పదవి బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్చార్జి డిఆర్ఓ గా వ్యవహరిం చిన స్థానిక ఆర్డిఓ కె మాధవి నుండి ఆమె పదవి బాధ్యతలు స్వీక రించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభి వృద్ధి సంస్థలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పని చేసి బదిలీపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చి జిల్లా రెవెన్యూ అధికారిగా బిఎల్ఎన్ రాజకుమారి పదవి బాధ్యతలను స్వీక రించారు ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వారిని ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు.

# జేఎల్‌ఎం గ్రేడ్-2 సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ లైన్మెన్ గ్రేడ్- 2 ఎనర్జీ అసిస్టెంట్ కోఆర్డినేషన్ మీటింగ్లో రాష్ట్రంలోని జేఎల్ఎం లకు జరుగుతున్న అన్యాయం, విధి నిర్వహణలో జరుగుతున్న ప్రమాదాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిస్తూ జేఎల్ఎం లకు ఏ పి ఎస్ ఈ బి రూల్స్ ప్రకారం పాత పద్ధతిలో సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేసి, ప్రమోషన్ ఛానల్ కల్పిస్తూ విద్యుత్ ప్రమాదాలలో మరణించిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ పై చర్చించి రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రులకు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించి అప్పటికి స్పందించకపోతే భవిష్యత్తులో ఎనర్జీ అసిస్టెంట్స్ సమస్యలపై రాష్ట్రవ్యాప్త నిరసనలు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.రాజు ,సి హెచ్.కేశవ, జి.సూర్యనారాయణ, ఐ.తాతాజీ, ఎం.రాము పి. వీర బాబు తదితర జె ఎల్ ఎం లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలు అనుగుణంగా పని చేస్తాం

## రాయవరం మండలం తెలుగుదేశం కార్యకర్తలు



**రాయవరం విశ్వంవాయిస్ న్యూస్ :** రాయవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరం మెయిన్ రోడ్డు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతా తెలుగు ప్రజలు అభిమాన నటుడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దేశం గర్వించదగ్గ రాజకీయ నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు.ఆయన మా మధ్య లేకపోయినా అయన పెట్టిన పార్టీ సిద్ధాంతాలు అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేస్తాం అని తెలిపారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీగా కూటమి ప్రభుత్వం ఉందని,రాష్ట్ర సీఎం గా అనుభవంతో మరియు ముందు చూపు ఆలోచనతో నడిపించగల నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడు వున్నాడని,అందువల్ల ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ప్రజలుకు మంచి చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.అనంతరం ఎన్టిఆర్ కు ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి గటించారు. ఈ కార్యక్రమం వుండవల్లి రాంబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు వల్లూరి శ్రీను,మూర్తినీడి శ్రీనివాస్,చల్లా సత్యనారాయణ, వెలుగుబంట్ల గోపి క్రిష్ణ,నల్లమిల్లి రాజేష్ రెడ్డి,పర్వతిని మణి ధిఫ్,ఇందుగుమిల్లి అరుణ్ కుమార్,షేక్ అమ్మిర్,దేవిశెట్టి కోటేశ్వరరావు,బేర దుర్గా ప్రసాద్ దేవిశెట్టి కరుణ్ కూమర్ తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR**, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com